అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 07 మార్చి 2023







ఏజెన్సీ గ్రామాల్లో వైద్య బృందం పర్యటన

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం, ఊరటం నార్లాపూర్, కాల్వపల్లి గ్రామాలలో చికెన్ పాక్స్ వ్యాధి ప్రబలుతుందని తెలియడంతో ఏటూర్ నాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ కోరం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కోడిశెల, తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారుల బృందం సోమవారం పర్యటించింది. గ్రామాల్లో ఇంటింటి జ్వర పీడితుల సర్వే నిర్వహించారు. కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. జ్వరం ఉన్న వెంటనే చికిత్స చేయించుకోవాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు రణధీర్, గౌతమ్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నసత్రంగా పుట్ట లింగమ్మ మధ్యాహ్న భోజనం

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజక వర్గవ్యాప్తంగా జూనియర్ డిగ్రీ కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్న సత్రాలు గా కొనసాగు తున్నాయి అని కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ అన్నారు. మహాదేవ పూర్ మండల కేంద్రం లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్‌తో కలిసి సోమవారం ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లా గ్రంధాలయం సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, మండల యూత్ అధ్యక్షులు ఆలిం ఖాన్, మాజీ మహిళ మండల అధ్యక్షురాలు అన్నమనెని అరుణ, సోషల్ మీడియా ఇంచార్జి దబ్బెట రవీందర్, బోమ్మపూర్ సర్పంచ్ ఒడెటి పద్మరవీందర్‌రెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు సునిత, పట్టణ యూత్ అధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : మంత్రి ఎర్రబెల్లి



- **మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

నవతెలంగాణ-కొడకండ్ల

ఈనెల 8న తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నందున, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు అందరు మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూర్ పట్టణంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలి : జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి




నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

మహిళా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆదేశానుసారం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తూ, ఆర్థిక స్వావలంభనవు పలు పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. వడ్డీ లేని రుణాలు అందిస్తున్న ఘనత ఏకైక ప్రభుత్వమని దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. ఆడబిడ్డలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. మొత్తంగా 5వేల మంది మహిళలు పాల్గొనే, ఈకార్యక్రమం అధికారికంగా రేపు నియోజక వర్గ కేంద్రంలో జరిగే మహిళా దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డీఆర్డీఓ రాంరెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణానానికి ముస్తాబవుతున్న వెంకటేశ్వర ఆలయం

నేడే స్వామివారి కళ్యాణం





నవతెలంగాణ -వెంకటాపురం

నేడు జరగనున్న శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీపద్మావతి అలివేలు మంగ తిరుకళ్యాణానికి వెంకటేశ్వరస్వామి ఆలయం ముస్తాబు అవుతోంది. ఆలయ అనువంశిక ధర్మకర్త అధ్యక్షులు రాజారఘువరాజు పంగరాజు(మాజీ నూగూరు జమిందార్), ఎఓ సత్యనారాయణ పనులు చేయిస్తున్నారు. కళ్యాణ మహోత్సవం 5 రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకకు ఛత్తీస్‌ఘడ్, మహరాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల నుంచి సందర్శకులు రాను న్నారు. ఎండాకాలం కావడంతో చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. సందర్శకుల సౌకర్యార్థం అన్నదానం, పులిహోర. చలివేంద్రాలు సౌకర్యం కల్పించారు. 5 రోజుల పాటు టీటీడీ అధికారుల పర్యవేక్షణలో జరగనున్న కళ్యాణానికి సమీప రాష్ట్రాల నుంచి సందర్శకులు వస్తుంటారు వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అనువంశిక ధర్మకర్త రాఘువరాజు రంగరాజు తెలి పారు. జాతరకు వచ్చే భక్తులు తప్పని సరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. మాస్క్, శానిటైజర్, సామాజిక దూరం తప్పని సరిగా పాటించాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

వెంకటేశ్వరస్వామి కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త రాజా ంరాఘువరాజు రంగరాజు తెలి పారు. చైర్మేన్‌గా రాజారాఘవరాజు రంగరాజు, కమిటీ మెంబర్లుగా అచ్చా సాయిప్రసాద్, బండి ఆనందరావు, బాహూబలేంద్రు పి వెకటరామారావు, మాలతి, శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మహిళ హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

- **ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నళిగంటి రత్నమాల**



నవతెలంగాణ-మట్టెవాడ

మహిళల హక్కుల సాధన కోసం పోరాటాలే శరణ్యమని పోరాటాలతోనే హక్కులు సాధించుకున్న సంఘటనలు చరిత్ర చెప్పిన సత్యం అని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నళిగంటి రత్నమాల అన్నారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఎం జ్యోతి అధ్యక్షతన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. 1910లో న్యూయార్క్ లోని కోపెన్ హగ్‌లో 30వేలమంది బట్టల మిల్లులో పనిచేసే కార్మికులు హక్కుల కోసం పోరాడి హక్కులను సాధించుకున్న సంఘటనే ఉదాహరణ అని అన్నారు. 146మంది బలి అయినా పోరాటాలకు వెనక్కి తగ్గలేదని వారి స్ఫూర్తితోనే దేశంలో మహిళలు ఉద్యమించాలని కోరారు. నేడు కేంద్రంలోని బీజేపీ మనువాద బావ జాలాలతో ప్రజల్లో చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు. ఎక్కడ చూసినా మహిళలపై లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. వాటిని అరికట్టే చట్టాలను కఠినంగా అమలు చేయ కుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహిళలను అనాగరిక వైపు తీసుకెళ్తున్న పాలకులు ఆరోగ్య మహిళ దినోత్సవాన్ని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మహిళలకు తినడానికి తిండి లేక నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో కొనే స్తోమత లేక భారంగా బతుకులీడుస్తున్నారని అన్నారు. పోషక విలువలు అందక 56శాతం మంది మహిళలు రక్తహీనతతో తనువులు చాలిస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వ విచ్చలవిడి మద్యపాన పాలసీలతో రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని అన్నారు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా చేసుకుని మగవారిని తాగుడుకు బానిసలను చేశారని అన్నారు. కుటుంబ యజమాని పనికి వెళ్తే వచ్చే డబ్బులను మద్యం పాలు చేసి కుటుంబాలను రోడ్లపై పడేస్తున్నరని అన్నారు. సమస్య పరిష్కారానికి మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాలోత్ ప్రత్యూష, రంగరాజు విజయ, ఠాగూర్ భవాని, చైతన్య, సునీత, వాణి, దివ్య నల్ల రేణుక, ఉదయశ్రీ, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి'



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదే శించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 28 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరిం చారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డీపీఓ ఆశాలత, సీపీఓ కె శామ్యూల్ డీఆర్‌డీఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : ప్రజావాణి ధరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య జిల్లా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ సమస్యలపై పరిష్కారం కోసం ప్రజల నుండి ఆయన ధరఖాస్తునలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి తమ పరిధిలో ఉన్న మార్గాల ద్వారా వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో వారికి సరైన మార్గనిర్దేశం చేసి పరిష్కారం దిశగా కృషి చేయాలని అధికారుకలకు సూచించారు. లింగాలఘణపురం మండల వడిచర్ల గ్రామానికి చెందిన గండి స్వరూన అనే నిరుపేద మహిళ దళిత బంధు పథకం అందించి పాడి గేదెలు కొనుగోలుకు రుణం ఇప్పించాలని, తన ప్రమేయం లేకుండానే తన భూమి పట్టా మార్పిడి జరిగిందని, అట్టి మార్పిడిని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన దేశగాని సోమయ్య, తన భూమి పొరపాటున తన ప్రమేయం లేకుండానే వేరే వ్యక్తికి పట్టా చేశారని, తన పేరిట మార్పిడి పట్టా చేయాలని బొమ్మెర గ్రామానికి చెందిన రొడ్డ వెంకటస్వామి ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకున్నారు. తన సాగు భూమి హైకోర్టులో కేసు ఉన్నందున మినహాయింపు ఇవ్వాలని జనగామకు చెందిన వి.మమత కోరారు. అత్యధికంగా రెండు పడక గదుల కోసం ధరఖాస్తులు చేసుకున్నారని కలెక్టర్ వివరించారు. అలాగే రెవెన్యూ శాఖకు సంబంధించి 43 విజ్ఞప్తులతో పాటు మొత్తం 66 ధరఖాస్తులు సోమవారం ప్రజావాణిలో వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మధుమోహన్, కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి మన్సూర్ అలీతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ములుగు : ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజా దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. ప్రజావాణిలో మొత్తం 33 దరఖాస్తులు రాగా ధరణికి సంబంధించినవి 14 మిగతావి 19 ఇతర సమస్యలపై వచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివద్ధి పనులు ఆలస్యం చేయవద్దని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభమైనందున జిల్లాలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య తలెత్తవద్దని అన్నారు. ప్రతి గ్రామంలో చివరి ఇంటి వరకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి మండల కేంద్రంలో ఒకరోజు బస చేసి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నివేదికలు రూపొందించాలన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులు జెడ్పి పాఠశాలలు సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో కలిసి వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో తగిన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. పౌష్టికాహారం లోపంతో ఉన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. రీడింగ్ పాయింట్ అద్దాలు పంపిణీలు ఎలాంటి జాప్యం చేయవద్దని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కే రమాదేవి, డీఆర్‌డీఓ నాగ పద్మజ, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మమ్మద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, సీపీఓ ప్రకాష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డీపీఓ వెంకయ్య, డీసీఓ సర్దార్‌సింగ్, డీవైహెచ్ఓ విజయభాస్కర్, డీడబ్ల్యూ ప్రేమలత, ఎస్సి వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


' బిల్డింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ - ములుగు

భవనిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ములుగు సహాయ కార్మిక అధికారిని ఎం వినోదకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి రాజేందర్ మాటాడారు. లేబర్ కార్డులో దొర్లిన తప్పులను సవరిం చేందుకు స్థానిక అధికారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. పెండింగ్ క్లైమ్స్ తక్ష ణమే పరిష్కరించి ఇన్సూరెన్స్ నగదు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈశ్రమ్ కార్డు కలిగి ఉండి సాధారణ మరణం పొందిన అసంఘటిత కార్మికులకు మరణానికి సంబంధించిన క్లైయిమ్స్ అప్లై చేసుకునేందుకు స్థానిక కార్మిక అధికారికి అధికారం ఇవ్వాలని డిమాండ్ చేసారు ఈశ్రమ్ కార్డు ఉన్న కార్మికులు చనిపోతే లేబర్ ఎక్కడ దరఖాస్తూ ఇవ్వాలో తెలియక ఇన్సూరెన్స్ కోల్పోతు న్నారని అన్నారు. తక్షణమే భూపాలపల్లికి లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలన్నారు. సీఐటీయూ నాయకులు బోడ నర్సింగ్, రత్నం ప్రవీణ్, డీవైఎఫ్ఐ, కార్మికులు బోడ రవి కిరణ్, చెలమల్ల పవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ బ్యాంక్ ముందు కాంగ్రెస్ ధర్నా



నవతెలంగాణ-గణపురం

కేంద్ర ప్రభుత్వం గౌతం ఆదానికి సన్నిహిత సంబంధం పేరుతో ఎస్‌బిఐ . ఎల్ఐసిలతో మధ్యతరగతి ప్రజలు దాచుకున్న సొమ్మును దోచుకుంటున్నారని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ అన్నారు. సోమవారం చెల్పూర్ ఎస్బిఐ బ్యాంక్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దాచుకున్న సొమ్మును ఆదాని గ్రూపులలో పెట్టుబడి పెట్టించి భారీ నష్టాలు చూపించి ప్రజలను మోసం చేశారన్నారు. హీడెన్ బర్గ్ గొడవల్లో ప్రపంచ అపర కుబేరులు నేలమట్టం కావడంతో ఆదానీ గ్రూప్ విలువ షేర్ రూపంలో దారుణంగా పడిపోయిందన్నారు . ప్రపంచంలో నాలుగు స్థానాన్ని నుంచి 15వ స్థానానికి దిగజారి పోయిందన్నారు . ఆదాని గ్రూపులల ఎల్ఐసి. ఎస్బిఐ. సంస్థ ల నుండి భారీ షేర్ల రూపంలో పెట్టించి ఆదాని- హిడెన్ బర్గ్ గొడవల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలి పోయే విధంగా చేశారన్నారు. యూత్ కాంగ్రెస్ భూపాల పల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్,గాంధీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోతరాజు సురేష్, చేల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జెట్టి కనకరాజు, గణపురం మండల యూత్ టౌన్ అధ్యక్షులు దూడపాక పున్నం, 3వార్డు సభ్యులు గుడ్డేటి సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, మొగిలి పాల్గొన్నారు.



ఇంపాక్ట్ మోటివేషనల్ తరగతులు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సన్ వ్యాలీ ప్రైవేటు పాఠశాలలో సోమవారం పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ సతీష్ చొరవ తీసుకొని పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్, మోటివేషనల్ స్పీకర్స్ గౌరోజు సదానందం, పెద్ది పథ్విలు హాజరై విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలుకువలు, జ్ఞాపకశక్తి పెంపొందించుకొనుటకు టెక్నిక్స్, తల్లిదండ్రులు, గురువుల పట్ల విద్యార్థుల వ్యవహార శైలి, సమాజం పట్ల విద్యార్థుల పాత్ర తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. తదనంతరం వారు జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులకు ప్రిన్సిపాల్ రజిత, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సునీత ఆధ్వర్యంలో అవగాహన తరగతులు నిర్వహించారు.

ప్రకటన

పర్యావరణ, అటవీ, విజ్ఞాన మరియు సాంకేతిక (FOR.I) శాఖచే జారీచేయబడిన జి.ఓ. ఆర్ టి. నెం.14, తేది. 23-02-2023 ఆధారంగా ప్రస్తుతమున్న మార్గంలో రోడ్డు వెంబడి ఆప్టిక్ ఫైబర్ కేబుల్ వేయుట కొరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా యొక్క భూపాలపల్లి అటవీ డివిజన్లో 0.1419 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపు కోసం మెసర్స్ జియో డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున అటవీ సంరక్షణ చట్టం, 1980 క్రింద అటవీ క్లియరెన్స్ ఇవ్వబడినది, అనుమతి వివరాలు రాష్ట్ర ప్రభుత్వ వెబ్సైట్: http://goir.telangana.gov.in లో అందుబాటులో ఉన్నాయి.

బీజేపీని పాతరేసేందుకే....

- **17, 23, 24 తేదీల్లో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రలు**
- **రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్**



నవతెలంగాణ-జనగామ

దేశంలో ప్రజా వ్యతిరేక పాలనానందిస్తున్న బీజేపీని పాతర వేసేందికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ తెలిపారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఈనెల 17, 23 24 తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనసైతన్య యాత్రలను పార్టీ శ్రేణులు ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. దేశంలో రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రం అమలు చేయాలన్నదే బీజేపీ లక్ష్యమని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించే లక్ష్యంతో ప్రజలను సమీకరించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా జనచైతన్య యాత్రలను నిర్వహిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ధరలు పెంచి ప్రజల బతుకులు ఆగం చేస్తున్న బీజేపీని తెలంగాణలో అడ్డుకోవాలని తెలిపారు. పార్లమెంట్ లో ప్రతిపక్ష పార్టీల నాయకులపై, సంస్థలపై, వ్యక్తులపైన ఈడీ, సీబీఐ దాడులు జరుగుతున్నాయి తప్ప, ప్రధాని మోడీ అనుచరుడైన అదాని, అతని సంస్థలపై దాడులు ఎందుకు లేవని ప్రశ్నించారు. మీడియా సంస్థలపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023-24 బడ్జెట్‌లో ప్రకృతివైపరీత్యాల పరిహారం, స్థానిక సంస్థల నిధులు, మున్సిపాలిటీలకు ఇచ్చే నిధులు, ఉన్నత విద్య, ఆరోగ్యం తదితర రంగాలకు కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లో రాష్ట్రానికి కోత పెట్టారన్నారు. రాష్ట్రంలో సాగు నీటి వనరులకు నిధులు ఇవ్వాలని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందని తెలిపారు. ఉపాధిహామి పథకానికి 2022-23లో 89,400 కోట్లు కేటాయించగా 2023-24 బడ్జెట్‌లో 60,000 కోట్లకే పరిమితం చేశారని, గ్యాస్‌పై సబ్సిడీని తగ్గించారన్నారు. ఆకలి సూచికలో భారతదేశం 191 దేశాల్లో 140వ స్థానాన్ని ఆక్రమించింది. విద్యలో 33వ స్థానం, ఆరోగ్యంలో 66వ స్థానం ఉన్న దేశం అభివృద్ధి కావడానికి ప్రస్తుత బడ్జెట్ సహకరిస్తుందా అని విమర్శించారు. ప్రజలు దారిద్ర్యంలోకి వెళుతున్నప్పటికీ కార్పొరేట్లకు మాత్రం ఎన్.పి.ఏల పేరుతో రు.12లక్షల కోట్లు రుణాలు రద్దు చేశారని తెలిపారు. కార్పొరేట్ మతోన్మాద రాజకీయాలతో ప్రజలను విచ్ఛినం చేస్తున్న బిజెపి ఓటమితోనే బెటర్ ఇండియా సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల సొత్తును లూటీ చేసిన అదానీ తాలుకు ఆస్తులను కేంద్ర ప్రభుత్వం తక్షణం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనేక ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రమాదంలో పడ్డాయన్నారు. గత ఎన్నికల ముందు ప్రజలకు మోడీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేరలేదని విమర్శించారు. దేశంలో మతతత్వ దాడులు పెరిగాయని, హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నా మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 2022 వరకు దేశంలో ఇండ్లు లేని పేదవారు ఉండరని చెప్పిన ప్రధాన మంత్రి ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కట్టించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఆరెస్సెస్, బీజేపీలు విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నాయని చెప్పారు. ఎర్రజెండా, వామపక్షాలు మాత్రమే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని, పౌరహక్కులను, మైనార్టీ ప్రజల హక్కులను, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం పాటుపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బోడ నరేందర్, బి. చందు నాయక్, చిట్యాల సోమన్న, ఎండి. షబానా, మునిగేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక అధికారుల నియామకంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన హైపవర్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 3వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు, మార్చి 16 నుండి ఏప్రిల్ 4 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అన్నారు. అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కోరారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 9363 మంది పరీక్షలకు హాజరువుతున్నారని, వారి కోసం 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో 144వ సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. అనంతరం ఏప్రిల్ 3 నుండి 13వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇందుకు 42 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 6759 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని, 42 మంది ఛీఫ్ సూపరింటెండెంట్‌లను, 42 మంది విద్యా శాఖ అధికారులతో పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు భద్ర పరచడంలో సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎసిపి కొత్త దేవేందర్‌రెడ్డి, డీసీఓ వసంత. డీఐఈఓ బైరి శ్రీనివాస్, డీఈఓ రాము, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ములుగు : ఈనెల 15 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వైవి గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి సమీక్షించారు. మార్చి 15వ నుండి ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మొదటి సంవత్సరం జనరల్ 1793, ఒకేషనల్ 259, బ్యాక్ లాగ్ 143 మొత్తం 2195, రెండవ సంవత్సరం జనరల్ 1652, ఒకేషనల్ 229, మొత్తం 1881మంది విద్యార్థులు, మొదటి, రెండవ సంవత్సరం మొత్తం 4076 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. జిల్లాలో 10 పరీక్షా కేంద్రాల ద్వారా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని అన్నారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీములు, ఒక జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ టీమ్ పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేయుటకు పోలిస్ స్టేషనలొ తగిన ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని అన్నారు. వైద్య, విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత ఏర్పాట్లుచేయాలన్నారు. డీఐఈఓ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవీందర్, డీఈ విద్యుత్ శాఖ నారాయణా రావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ రామమూర్తి, ఆర్టిసి అధికారి శంకర్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ విపిన్ కుమార్, డీపీఆర్ఓ రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల సమస్యగామార్చొద్దు : జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

భూ సమస్యలను, శాంతి భద్రతల సమస్యగా మార్చవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మం డలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపిగ్గా విని, బాధితుల సమస్యల పై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడారు. బాధితులకు చట్ట పరంగా న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసు అధికారులు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ రోజు ఫిర్యాదులో ఎక్కువగా భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని, సివిల్ వివాదాలకు సంబంధించినవి కోర్టులోనే పరిష్కరించుకోవాలని ఎస్పి సూచించారు. కొంతమంది భూ సమస్యలను శాంతి భద్రతల సమస్యలుగా మార్చుతున్నారని, అలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు బాధితుల తరుపున నిలబడి న్యాయం జరిగేలా చేయాలని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

సమస్యలపై దృష్టి పెట్టాలి : ఐటీడీఏ పీఓ అంకిత్



నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో గిరిజన దర్బార్‌లో భాగం గా గిరిజనుల నుంచి వినతులను పీఓ స్వీకరించారు. తా డ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో జీపీఎస్ పాఠ శాలలో టీచర్‌ను నియమించాలని, గిరి వికాస్ పథకం లాగిన్ పీఓ ఆధ్వర్యంలోనే ఉండాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశె బాలకృష్ణ ఫిర్యాదు అందజేశారు. మంగపేట మండలం శనిగకుంట గ్రామంలోని రేషన్ బియ్యం రావడం లేదని, దీనివల్ల పస్తులుండాల్సి వస్తోందని గిరిజనులు తాటెం నర్సింహరావు, వీరయ్య, తదితరులు విన్నవించారు. వెంకటాపురం(కె) మండలంలోని నూగూరు లో ఇప్ప పలుకులతో ఆహార పదార్థాలు తయారు చేయిం చేందుకు రుణాన్ని ఇప్పించాలని గిరిజన మహిళలు శ్రీదేవి, రాంబాయి, నాగమణి కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగులు, నర్సులను జీఓ 262 ప్రకారం రెగ్యులరేజ్ చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ మహిపతి సంతోష్ కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రుణాన్ని ఇప్పిస్తే బట్టలషాపు పెట్టుకొని జీవిస్తానని దుగ్గొండి మండలం మద్దునూరుకు చెందిన చిరంజీవి కోరారు. దర్బార్‌లో వచ్చిన 17 దరఖాస్తులను పరిశీలించి వారికి తగిన న్యాయం చేస్తామని పీఓ వెల్లడించారు. సంబంధిత అధికారులకు ఈ వినతులు అందిన వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, పీహెచ్ఓ రమణ, హార్టికల్చర్ అధికారిణి భారతి, ఎస్ఓ రాజ్‌కుమార్, ఈఈ హేమలత, మేనేజర్ శ్రీనివాస్, ఆయా అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా.. రైతు మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్ రివర్స్ అయి బోల్తాపడగా రైతు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన గొడుగు సిద్ధిరాములు తన వ్యవసాయ ట్రాక్టర్ పై సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం బంజర గ్రామం నుండి మండలంలోని కోడూరు గ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో ఒక్కసారిగా ఇంజన్ తిరగబడడంతో సిద్ధిరాములు కిందపడి గాయాల పాలాయ్యాడు. స్థానికులు ఆస్పత్రి తరలిస్తుండగా మరణించాడు. ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు.

యువత సేవలు స్ఫూర్తిదాయకం: ఎస్ఐ నరేష్

నవతెలంగాణ-తరిగొప్పుల



రెయిన్బో యూత్ అసోసియేషన్ యువత సేవలు స్ఫూర్తిదాయకమని స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ సోమవారం అన్నారు. మండల పరిధిలోని అక్కరాజుపల్లి బస్టాండ్ వద్ద రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన చలి వేంద్రం ప్రారంభోత్సవానికి సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, ఎస్సై దూదిమెట్ల నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. వేసవి దృష్ట్యా ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన యువతను అభినందించారు. ఉపాధ్యక్షుడు బోగమ్ అనూప్, రవీందర్ గౌడ్,తరుణ్,రమేష్,యాదగిరి,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



'మహిళ సాధికారిక సాధన దిశగా పయనించాలి'

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళ సాధికారిక సాధన దిశగా ముందుకు పయనించాలని ఎస్టియు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మధుసూదన్ శిరీష సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎస్ టి యు గోవిందరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ముందుగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని , సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో ఎదగాలన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం కష్టయ్య మండల శాఖ అధ్యక్షుడు జన్ను సామ్సన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి మరియు ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పుట్ట లింగమ్మ ట్రస్ట్ సౌజన్యంలో ఇన్ స్పైర్అండ్ ఇగ్నైట్ సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. క్రమశిక్షణ అలవర్చుకుంటే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు అన్వేష్ అన్నారు. విద్యార్థి చదువులో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. 10లో 10/10జీపీ ఏ సాధించొచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రవణ్ అన్నారు. ధ్యానంతో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని అన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాయగలరని అన్నారు. సర్పంచ్ శ్రీపతిబాపు మాట్లాడుతూ పరీక్షల సమ యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు ఉపయోగపడతాయని అన్నా రు. విద్యారంగ అభివృద్ధికి పుట్ట లింగమ్మ ట్రస్ట్ కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అలీం ఖాన్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ప్రధానోపాధ్యాయులు అశోక్, సతీష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ పార్టీలకు అండగా ముస్లిం ప్రజలు

- సామాజిక ఉద్యోగుల న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యాసిన్

నవతెలంగాణ - ములుగు



ప్రాంతీయ పార్టీలకు ముస్లిం ప్రజలు అండగా నిలుస్తున్నారని సామాజిక ఉద్యోగుల న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యాసిన్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక ముస్లిం న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన ముస్లింల ముఖ్యుల సమావేశం నిర్వహించి యాసిన్ మాట్లాడారు. స్వాతంత్ర సంగ్రామం, సిపాయిల తిరుగు బాటులో ప్రాణాలు అర్పించి దేశ స్వాతంత్ర్య సాధనలో ముస్లింలు ముందు న్నారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. మనువాద ముసుగులో ఉన్న పార్టీ ముస్లింల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించడం లోను విద్యా ఉద్యోగ సామాజిక రాజకీయ రంగాలలో ప్రాధాన్యత కల్పించ కుండా వివక్షకు గురిచేశారన్నారు. ఈక్రమంలో ఆపార్టీకి దూరమై ప్రాంతీయ పార్టీల కు దగ్గరైనారన్నారు. ప్రాంతీయ పార్టీల గెలుపుకు కషిచే స్తున్నారనీ, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ను సకల జనుల సమ్మెలో పాల్గొని స్వరాష్ట్ర ఉద్యమం కోసం అహర్నిశలు కషి చేసి బీఆర్ఎస్ ను గెలిపించిన ఘనత ముస్లింలదేనని అన్నారు. అయినా ముస్లింలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. ముస్లిం ఫెడరేషన్ ఏర్పాటు చేసి జనాభా దామాషా ప్రకారం నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ను నామినేటెడ్ పద వుల్లోను పార్టీ పదవుల్లోను ప్రాధాన్యత లేదన్నారు. తమకు ప్రాధాన్యత నిస్తే దేశ వ్యాప్తంగా ముస్లింలను కూడ గట్టి బీఆర్ఎస్‌కు మద్దతునిస్తామని అన్నారు. అనంతరం మహమ్మద్ యాసిన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం న్యాయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ రఫతుల్లా, మహమ్మద్ సర్వర్ యాకూబ్ పాషా, రషీద్ ,ఎక్బాల్ , చాంద్ పాషా, కుతుబొద్దిన్ తదితరులుపాల్గొన్నారు,



రిషిక్ మృతి కారకులను శిక్షించాలి : బీఎస్పీ

నవతెలంగాణ- ములుగు

రిషిక్ మరణానికి గల కారకులను శిక్షించాలని, ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని బీఎస్పీ జిల్లా ఇన్చార్జి బోట్ల కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిఎస్పి గోవిందరావుపేట మండల అధ్యక్షులు కోగల అజయ్ ఆధ్వర్యంలో సోమవారం కలిసి వినతిపత్రం అందించి కార్తిక్ మాట్లాడారు. చల్వాయి ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఆలం రిషిక్ ఇంటర్వెల్ సమయంలో మూత్రానికి వెళ్లి చెరువుకుంటలో పడి మరణించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అసమర్థత వల్లనే ఈ ఘటన జరిగిందని అన్నారు. విద్యార్థి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరం నరేష్ కుమార్ మాట్లాడు తూ జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి రిషిక్ కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బీఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు పసిలాది ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరిపడా అటెండర్లను వాచ్మెన్లను ఏర్పాటు చేయాలని అన్ని సౌకర్యాలు పిల్లలకు అందుబాటులో ఉండేటట్టు చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరవుపేట మండల అధ్యక్షులు అజయ్ కుమార్, బివిఎఫ్ కన్వీనర్ గడ్డం ప్రవీణ్, మహిళ నాయకులు దుర్గ,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

మూఢవిశ్వాసాల పట్ల అవగాహన సదస్సు

నవతెలంగాణ-ములుగు



మూడవిశ్వాసాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి ములుగు పోలిస్ స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం బంజరుపల్లి గ్రామంలో అవగాహన సదస్సు చేపట్టారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్‌కుమార్ పాల్గొని గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. ప్రజల జీవన స్థితిగతులను, వారి వత్తి ఉపాధి అక్ష రాస్యత వంటి విషయాలను స్థానిక ప్రజలను, అధి కారులను, గ్రామ యువతను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. ఎటువంటి సమ స్య ఎదురైనా పరిష్కరించేందుకు ములుగు జిల్లా పో లీస్ ముందుంటుందని అన్నారు. దానికోసం స్థానిక కానిస్టేబుల్స్, ఎస్సై, సీఐ వంటి అధికారులు ఉన్నా రని తనను కూడా స్వయంగా కలిసి తమ సమస్యను విన్నవించుకోవచ్చునని అన్నారు. చదువుకున్న యువత గ్రామంలో కమిటీగా ఏర్పడి గ్రామంలోని పెద్దలను,చదువు లేక ముడవిశ్వాసాలు నమ్మే వారికి అవగాహనా కల్పించాలన్నారు. బంజరుపల్లి ఘటన తనను బాధించిందని ములుగు జిల్లా కేంద్రంలో ఉండి అన్ని రకాల ప్రభుత్వ ఆఫీస్‌లు కూతవేటు దూ రంలో ఉండి ఇలాంటి ఘటనలు జరగడం దుర దృష్టకరమని అన్నారు. ప్రభుత్వం నుండి అందిం చబడే ప్రతి అవకాశాన్ని, సంక్షేమ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. బంజరుపల్లి గ్రా మంలో కొంత మంది అసాంఘిక కార్యక్రమాలు చేప డుతున్నట్టు తన దష్టికి వచ్చిందని, వారి మొత్తం వివరాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. వారిని వదిలే ప్రసక్తి లేదని, క్రిమినల్ కేసు లు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక ఘటనలు జరగకుండా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని అన్నారు. ఓఎస్డి అశోక్ కుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు కాలం చెల్లిన చట్టావ్యతిరేక చర్యలని, వాటిని అవలంభించి ఇతరులకు హాని తలపెడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారికీ చట్టపరంగా ఎటువంటి న్యాయం కోసం అయినా తమను సంప్రదించవచ్చు నని అన్నారు. అనారోగ్యం పరంగా కూడా మూఢ విశ్వాసలను నమ్మవద్దని ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ మేకల రంజిత్ కుమార్, ఎస్ఐ ఓంకార్గారు, గ్రామ పంచాయత్ సెక్రటరీ, సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

ఇఖో ఫ్రెండ్లీ హెూలీ ఉత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఇఖో క్లబ్ కమిటీ కన్వీనర్ టి రజిత ఆధ్వర్యంలో ఇఖో ఫ్రెండ్లీ హెూలీ ఉత్సవాన్ని నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రహత్యఖం హాజరై ప్రసంగించారు. కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు టి రజిత కమిటీ మెంబర్ అఫ్రాసుల్తానా, సహకారంతో విద్యార్థులు రంగుల తయారీ గురించి వివరించారు. ఈ రంగుల స్టాళ్లను సందర్శించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పూలు మొక్కలు వాడడం వలన విద్యా ర్థులు సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించి పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. కెమికల్స్ రంగులను వాడడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తు కాకుండా శాశ్వతంగా చూపును కోల్పోయే ప్రమాదం ప్రమాదంతో పాటు శారీరక రుగ్మతలకు కారణం అవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వ హించి సమాజ మార్పుకి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, మున్నయ్య, విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, రాజేందర్, రమేష్, రవీందర్, మహేష్, వేణుగోపాల్, కరీంబి, శివకష్ణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులను పరశీలన

నవతెలంగాణ- కాటారం

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ దివాకర సోమవారం పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.... పనుల్లో వేగం పెంచా లని, అధికారుల దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాల న్నారు. పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తామని అన్నారు. ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ దివాకర విచారణ జరిపారు. వైద్యాధికారి నిధుల దుర్విని యోగానికి పాల్పడనందున అతనిపై చర్యలు తీసుకో వాలని జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సమ్మయ్య సభ దృష్టికి తీసుకురాగా స్పందించిన అయన సోమవారం విచారణ నిర్వహించారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సంవత్సరం నిధులు మంజూరు అవుతాయని, నిధుల వినియోగించిన విధానంపై జమ ఖర్చు లను తెలుపుతూ ఆడిట్ చేయాల్సి ఉంటుంద న్నారు. మండల కేంద్రానికి చెందిన వైద్యాధికారి నిధుల లెక్కలు, రికార్డు చూపెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. రికార్డులో తేడాలను గుర్తించినట్లు తెలిపారు. మండలంలో చేపట్టిన పనులు, అప్పటి మండల వైద్య అధికారి పై సీనియర్ అసిస్టెంట్ పై బాధ్యత రహితంగా పనిచేయడం వల్ల విచారణ చేపట్టారు. అమౌంట్ రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఆయనవెంట ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీ తోట జనార్ధన్, ఎంపీడీవో పెద్ది ఆంజనే యులు, ఎంపీఓ ఉపేంద్రయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమరయ్య మండల వైద్యాధికారి మౌనిక, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.



కేటీఆర్ పర్యటనలోపు పనులు పూర్తి కావాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ - ములుగు

ఈ నెలలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ములుగు జిల్లాలో ఉందని, ఈలోపు పార్టీ కార్యాలయ పనులు పూర్తి కావాలని, కేటీఆర్ చేతుల మీదుగా భవన నిర్మాణం జరగనుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. స్థానిక నాయకులతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయాన్ని పరిశీలిం చారు. భవన నిర్మాణం చేపడుతున్న వారికి పలు సూచ నలు చేశారు. ములుగు మండల యువజన విభాగం నా యకులు బైకని సాగర్, సాగర్, నియోజకవర్గ యువజన విభాగం సమన్వయకర్త మహేష్ పాల్గొన్నారు.



ముత్రవానిగూడెం సొసైటీ కమిటీ మార్చాలి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో వెంకటాపురం (నుగూరు) మండలం లోని ముత్రవానిగూడెం ఇసుక సొసైటీ కమిటీని మార్చాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పంచ్ మడకం సారయ్య, ఎంపీటీసీ సున్నం సాంబశివరావు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ సొసైటీలో 2013 నుండి ఇప్పటి వరకు ముత్రం రామలక్ష్మి అధ్యక్షులుగా కొనసాగుతూ ఏకపక్షంగా నియంతృత్వంగా కొనసాగుతూ అడిగిన వారిని సభ్యత్వం తొలగిస్తానని బోనస్ ఇవ్వనని అనేక వేధింపులకు గురి చేస్తూ కొనసాగుతున్నదని అన్నారు. బైలా ప్రకారం మూడు నెలలకు ఒకసారి కమిటీ మార్చు కోవాలని, కానీ గ్రామంలో సొసైటీ సభ్యుల మధ్యల పం చాయతీ పెడుతూ గ్రామంలో అడిగిన వారిపై పోలీ సులతో తప్పుడు కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే కమిటీని మార్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఎలాంటి తీర్మానాలు చేయకూడదని తెలి పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సున్నం నరసింహారావు, సున్నం నగేష్ మొరం మల్లేష్ , కొడితే లక్ష్మయ్య, కొడితే నయోబి, యాసం వెంకటరమణ, సున్నం అంజమ్మ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

యూపీ వలస కార్మికులకు బియ్యం అందజేత

నవతెలంగాణ - ములుగు

యూపీ నుండి ములుగు పట్టణానికి వలస వచ్చిన ఇటుక బట్టి కార్మికులకు తెలంగాణ ప్రజాసేన అధ్వర్యంలో సోమవారం మూడు క్వింటాళ్ల బియ్యం 12 కుటుంబాలకు ఆర్థికసాయం అందిందించారు. తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ హాజరైన మాట్లాడుతూ తిందామంటే తిండి లేదనీ వారి కుటుంబాన్ని చూసి చలించిపోయామన్నరు. 12 కుటుం బాలకు ధైర్యం చెప్పి యూపీ కి పంపించే బాధ్యత తమదని అన్నారు. తెలంగాణ ప్రజాసేవ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఖాన్ మాట్లాడుతూ ఎక్కడ ఆపద వచ్చిన తప్పకుండా సాయం చేస్తామని తెలంగాణ ప్రజాసేన ముందుంటుందని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కలిసికట్టుగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, జన్ను రమేష్ దివ్య శ్యామ్, నాయకులు సదయ్య, వంశీ, శీను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మునిసిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ సగం వెంకటరాణి సిద్దు సూచించారు. సోమవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశం మేరకు మున్సిపల్ శానిటైజేషన్, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా, మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ భానోత్.రజిత జుమ్మలాల్ అధ్వర్యంలో, వేశాలపల్లి లో సైడ్ డ్రైనేజీ,మరియు చెత్త ను పిచ్చి మొక్కలను శుభ్రం చేపట్టారు కాగా పనులను చైర్మన్ వెంకటరమణ సిద్దు పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు శానిటైజేషన్ పనులు నిరంతరం కొనసాగించాలని ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఉపాధ్యక్షులు మోతెరాజు, డైరెక్టర్ గురిజాలశ్రీనివాస్, 11వ వార్డు అధ్యక్షులు దుంద్రకుమార్, యూత్ అధ్యక్షులు కొడారీరాజు, మహిళ అధ్యక్షురాలు ఈర్లస్వప్న, నాయకులు తాతసంపత్, గంటలక్ష్మణ్, కీర్తి సదానందం, తాతసంపత్, తాతశ్రీధర్ , పర్వావేనిసాంబయ్య, మేకల తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

ఆర్య వైశ్య హెూటల్ ప్రొప్రైటర్ ధూపటి సాంబమూర్తి మృతి

- అంత్యక్రియల్లో పాల్గొన్న ములుగు జడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రా నికి చెందిన ఆర్య వైశ్య హెూటల్ ప్రోపరేటర్ ధూపటి సాంబమూర్తి(80) సోమవారం తెల్లవారు జామున స్వర్గస్తులయ్యారు. వారి అంత్యక్రియల కార్యక్రమంలో ములుగు జడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బండారు చంద్రయ్య, నూశెట్టి రమేష్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దగ్గర ఉండి ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య మండల కేంద్రంలో ఆయన అంత్యక్రి యలు జరిగాయి. హెూటల్ సాంబమూర్తి పేదవారి కోసం ఆపదలో ఉన్న వారికి ఆకలితో వెళ్లేవారికి అన్నం పెట్టే వారని, ఆయన మండ లంలో చేసిన సేవలు మరువలేమని కన్నీటి ప ర్యంతమయ్యారు. ఆయనకు సంతాపంగా స్వచ్ఛందంగా వర్తక సంఘాలు బంద్ పాటిం చాయి. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా అధ్య క్షురాలు పుర్రి స్వరూప, వర్తక సంఘం నాయ కులు రమేష్, సురేష్, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, పిఆర్టియు నాయ కులు కొర్నెబెల్లి నారాయణ, ఆటో యూనియన్ అధ్యక్షులు కొత్తపేట శ్రీరాములు, జర్నలిస్టు యూనియన్ నాయకులు, ఆదివాసి, తుడుం దెబ్బ నాయకులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా విజయ్‌నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



వైయస్సార్‌టీపీ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా మండలంలోని మల్లంపల్లి గ్రామ శివారు లచ్చానాయక్ తండాకు చెందిన లాకావత్ విజయ్‌నాయక్‌ను నియమిస్తూ సోమవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్య నభ్యసిస్తున్న విజయ్‌నాయక్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాజీలేని పోరాటం చేశారు. ఉస్మా నియా యూనివర్సిటీ విద్యార్థి నాయకునిగా పనిచేస్తున్న విజయ్ నాయక్ వైయస్సార్ టిపిలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుండటంతో నియోజ కవర్గ కోఆర్డినేటర్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా విజయ్‌నాయక్ మాట్లాడుతూ కన్వీనర్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షు రాలు వైయస్ షర్మిల, సహకరించిన నాయకులకు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

'కంటి వెలుగును ఉపయోగించుకోవాలి'

నవతెలంగాణ- ములుగు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా ఆదరణ కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం నర్సాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,జెడ్పిటిసి రుద్రమదేవి, గ్రామ సర్పంచి భద్రయ్య, గ్రామ ఎంపీటీసీ స్వప్న తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య అధికారులను సిబ్బందిని, ఆశా కార్యకర్త లను కంటి వెలుగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు 150 మందికి కంటి పరీక్షలు చేయాలని కోరారు. గ్రామంలో ఆశా కార్యకర్తలు ఇంటింటిని సందర్శించి ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం మీద అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు దష్టిలోపం గల వారికి రీడింగ్ గ్లాసెస్ ఆన్లైన్ ఇచ్చి ఆన్లైన్ చేయాలని సూచించారు. దాంతోపాటు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రుషిత, ఉపసర్పంచ్ సాదు రాజు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రజలకు ఉపయోగకరం : సర్పంచ్ అహ్మద్‌పాష

కంటి వెలుగు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ ఎండి అహ్మద్ పాష అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధి కాసిందేవిపేట గ్రామంలో సోమవారం కంటి వెలుగు ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్యాంపునకు వసతుల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కంటి వెలుగును ప్రజలందరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ దేవర్నేని స్వామిరావు, వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ఆప్తమాలిక్ వినయ్, డీఈవో మమత, హెల్త్ సూపర్వైజర్ ఉష, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల రఘు, ఏఎన్ఎంలు పూల్ బంద్, సమ్మక్క, ఆశాలు విజయ, సమ్మక్క, సుజాత, వజ్ర, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి


నవతెలంగాణ-చిట్యాల

పేద ప్రజలు కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు సోమవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో సర్పంచి సాయి సుధా రత్నాకర్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ మహేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీటీసీ సర్వ ఉమా, ఉపసర్పంచ్ సాధ వనమ్మ,సూపర్వైజర్ భద్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ దేవేందర్, ఏఎన్ఎంలు సుమలత జయలత లహరి, కార్యదర్శి సుచరత సీపీ లలిత, ఆశా వర్కర్లు, కమల,సరోజన, లక్ష్మిమానస, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వినియోగించుకోవాలి : సర్పంచ్ గుగులోతు జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలు కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుగులోతు జ్యోతి మాన్ సింగ్ సూచించారు. సోమవారం భూపాలపల్లి మండలంలోని గొల్ల బుద్ధారం న్యూ తండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిషలు కషి చేస్తోందని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మొదటి విడత ఎంతో విజయవంతంగా ముగించుకుని ఎంతో మంది దష్టిలోపంతో ఉన్న వారికి కళ్లజోడులు అందించడం జరుగుతుందన్నారు కావున 18ఏళ్ల నుంచి 75ఏళ్ల వరకు వైద్య శిబిరంలో తమ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. టి. సదానందం, ఆయా శాఖల అధికారులు వి.విజయలక్ష్మి, అమరేందర్, స్వర్ణలత , రమాదేవి, స్వరూప, విద్య , శ్యామల, రమ,తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ - నర్మెట్ట

గ్రామాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యమని నర్మెట్ట సర్పంగుల ఫోరం మండల అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నర్మెట్ట మండల కేంద్రంలో గ్రామ అభివద్ధిలో భాగంగా. సీసీ రోడ్లను యాదవ కాలనీలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి నర్మెట్ట గ్రామంలో ఎక్కడ చూసిన వర్షాకాలంలో బురద రోడ్లు, రోడ్లపై గుంతలు పూడ్చారు. నాలుగేళ్ల పరిపాలనలో దాదాపు ఊరిలో 90శాతం సిసి రోడ్లను ప్రభుత్వ సహ కారంతో మంజూరు చేశారన్నారు. నేడు రూ.15 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్లలను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు నక్కల రవి యాదవ్ వార్డు మెంబర్లు కన్నెబోయిన కుమార్ ముక్కెర మహేందర్ పొన్నం బాలకృష్ణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

- తహసిల్దార్ అల్లం రాజ్ కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా ఇసుక మొరం మైన్స్ వంటివి తరలిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడారు. కొద్ది రోజులుగా కొంతమంది జేసీబిల సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక , మోరం తరలిస్తుండడం వ్యాపార లావాదేవీలు నిర్వహిం చడం తమ దృష్టికి రావడం జరిగిందని అన్నారు. సిబ్బందిని అలర్ట్ చేసి వాటిని నివారించడం జరిగిందని తెలిపారు. ఒక రైతు తన సొంత రెవెన్యూ పట్టా ఉన్న భూమిలోని ఇసుక కానీ మొరం కానీ మట్టి కానీ తరలించాలంటే తప్పనిసరిగా రెవెన్యూ అనుమతులు పొందాలన్నారు. అనుమతి పొందిన తర్వాత వ్యాపారానికి వినియోగించుకో కూడదని అన్నారు. వ్యాపారపరంగా మట్టి మొరం ఇసుక తరలించిన వాహనాలను సీజ్ చేయడం, జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఈ విషయమై రేపు వాహన యజమానులు సంబంధిత రైతులతో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు క్రీడలతో మానసిక ఉల్లాసం

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్ఞానేశ్వర్ సింగ్, రాజు

నవతెలంగాణ- ములుగు



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా టీఎన్జీవోస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు సోమవారం అటల పోటీలు నిర్వహిం చారు. ఈ సందృంగా ములుగు టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శి పోలు రాజు లు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉన్న ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కొరకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని, వచ్చే మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలో విజేతగా నిలిచిన మహిళా ఉద్యోగులకు మహిళా దినత్సవం రోజున బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోలు రాజు. మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ,మహేందర్, అంగన్వాడీ టీచర్స్ అధ్యక్షురాలు, సునీత, మహిళా విభాగం, సహ అధ్యక్షులు సరిత. వర్షా, జసింతా, శ్రీవాణి, స్వామ్య రెడ్డి, స్రవంతి, మహిళా ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గోన్నారు.

జూడో పోటీల్లో గుడిబడి విద్యార్థి హరిహరన్‌కు బ్రాంజ్‌మెడల్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈనెల 3నుండి 5వరకు జరిగిన 11వ జాతీయ పారా జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాశిబుగ్గలోని నరేంద్రనగర్ (గుడిబడి) పాఠశాలకు చెందిన విద్యార్థి బలభద్రుని హరహరన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మోడల్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం హెచ్ఎం కుంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో గుడిబడికి చెందిన నలుగురు బాలికలు స్వాతి, పల్లవి, సిరి చందనలు బ్రాంజ్ మెడల్ సాధించగా చందనశ్రీ, కొండపల్లి విగ్నేష్ గోల్డ్ మోడల్ సాధించగా ఇప్పుడు హరిహరన్ జాతీయస్థాయిలో మెడల్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రాంజ్ మెడల్ సాధించిన హరిహరన్, కోచ్‌లింగం, పీఈటీ నారాయణలను హెచ్ఎం, ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్రావణ్, అజయ్, వీరభద్రం అభినందించారు.



నవతెలంగాణ

3 వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్

మంగళవారం 07 మార్చి 2023





కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే సతీష్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలం కోతులనడుమకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎర్రోళ్ల బుచ్చయ్య ప్రమాదవశాత్తు మృతిచెందగా పార్టీ ఇన్సూరెన్స్ రూ.2 లక్షల చెక్‌ను కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, సర్పంచ్ బోయినిపల్లి. బవాని దేవేందర్ రావులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఉన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి హాజరై మాట్లాడారు. వేసవి కాలంలో గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వసంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్స్‌ని ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరిత గతిన పూర్తి చేయాలని, ప్రజల పట్ల జవాబుదారీతనాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మొత్తం దరఖాస్తులు -68 రాగా అవి భూ సమస్యలు 20, సికేఎం ఆసుపత్రి-2, జిడబ్ల్యు ఎంసీ-5, పోలీస్ కమిషనర్-4, ఆర్డీవో వరంగల్ 07, డిసిఎస్ఓ-2, ఎన్పీడీసీఎల్-2, ఏడిమైయిన్స్ 1, బీసీ కార్పొరేషన్ -2, డిడబ్ల్యుఓ 1, ఈడి ఎస్సీ కార్పొ రేషన్ -2, డిపిఓ-2, కలెక్టరేట్-2, వివిధ శాఖలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయని, ప్రజావాణిలో అనేక సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదు లను వేగంగా పరిష్కరించి లబ్దిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్సవ కోట, ఆర్డీవో మహేందర్‌జీ, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వర్తమాన సమాజాన్ని ఆలోచించాలి

నవతెలంగాణ-సుబేదారి



సమాజంలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు వర్తమాన భవిష్యత్తును ఆలోచించక పోవడం, వల్లనే తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని విద్యార్థులు, యువతీ యువకులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య విద్యార్థులకు సూచించారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సామాజిక శాస్త్రాలు, కళాశాల ఐ క్యు ఏసి 'లక్ష్యాల నిర్దేశం-విద్యార్థులబాధ్యత' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో యువత 40 శాతం కలిగి ఉందని దేశంలో యువత తన లక్ష్యసాధన కోసం పనిచేయాలని ఎంచుకున్న మార్గాన్ని పూర్తిస్థాయిలో అనుసరించే విధంగా ముందుకు పోవాలని, విద్యార్థులు చిన్నచిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు తమ జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోవద్దని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ మారిన కాల పరిస్థితుల దష్ట్యా విద్యార్థులు యువతీ,యువకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పెడదారులు పడుతున్నారని, ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోతు, డాక్టర్ శేషు, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ చిర్రారాజు, డాక్టర్ రమేష్, డాక్టర్ సంజీవ్, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఆటో డ్రైవర్ ఆత్మహత్య

నవతెలంగాణ-హసన్‌పర్తి



పురుగుల మందుతాగి ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం హసన్‌పర్తిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం హసన్‌పర్తికి చెందిన శీలం రామరాజు (38)ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబంలో చిన్న చిన్న గొడవలకు పాల్పడుతుండేవాడు. ఈక్రమంలో రామారాజు సోమవారం యథావిధిగా ఆటో నడిపి మద్యం మత్తులో ఇంటికి చేరుకొని ఇంట్లో విష గుళికలుమింగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకు తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు.

పాడిగేదెలను అందించి న్యాయం చేయాలి

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లాలో పాడిగేదెల పైలట్ ప్రాజెక్టులో భాగంగా లబ్దిదారులకు పాడిగేదెలను అందించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని మొదటి విడత,రెండవ విడత లబ్ధిదారులకు ఇతరరాష్ట్రాల నుంచి, లోకల్ పాడి గేదెలను కొనుగోలు చేపిస్తామని గత మూడు నెలలుగా కాలయాపన చేస్తూ, లబ్ధిదారులను కార్యాలయాల చుట్టు తిప్పించుకుంటు ఇబ్బందులకు గురిచేస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్సీలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో భాగంగా నాగయ్యపల్లికి చెందిన ఎడుగురు లబ్ధిదారులకు ఇంతవరకు గేదెలను అందియ్యకుండా వారిని నరకయాతన పెడుతున్నారని, పెంచికలపేట, నీరుకుళ్ళ,ఊరుగొండ,ఆత్మకూరు తదితర గ్రామాల లబ్దిదారులు ప్రతి సోమవారం గ్రీవెన్సీలో ఫిర్యాదులు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు.

వాతావరణాన్ని తట్టుకునేందుకు స్థానిక గేదెలను అందించాలని లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అటు బ్యాంకర్స్,ఇటు జిల్లా యస్సీ కార్పోరేషన్ అధికారులు లబ్దిదారులపై సవతి తల్లి ప్రేమ ఓలక పోస్తున్నారన్నారు. రెండవ విడతలో లబ్దిదారులకు పాడిగేదెలను అందించి పేద కుటుంబాలను ఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాడి గేదెల యూనిట్ లబ్దిదారులు రాజయ్య,కుమార్,లలిత,కాంత,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమం : ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తూ ప్రతీముఖంలో చిరునవ్వు నిలవడమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్‌లో రూ.18 లక్షల విలువగల 17 కల్యాణ లక్ష్మి, మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నరేందర్ లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి పేదలకు భారం కావద్దనే పెద్ద మనసుతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. గతంలో పాలించిన నాయకులు నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక రోడ్లు అద్భుతంగా మారాయని అన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లోఅభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యం అన్నారు.

నియోజకవర్గంలో ఎప్పుడు కనపడని ముఖాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని వారి జేబులు నింపుకోవడానికి ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలతభాస్కర్, సీనియర్ నాయకులు భూక్య మోతిలాల్ నాయక్, పల్లకొండ హరికుమార్, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

కాబోయే సీఎం డైనమిక్ లీడర్ కేటీఆర్ : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా తొర్రూరులో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు డైనమిక్ లీడర్ కాబోయే ముఖ్యమంత్రి ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ ముఖ్య అతిథిగా వస్తున్నందున మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సభపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో ప్రతి సంవత్సరం మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది కానీ ఈసారి తొర్రూరులో నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు.

రూ.3.50 కోట్లు అభయ హస్తం చెక్కును ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణతో 10 వేల మంది మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి నుంచి మహిళల అండదండలు నాకు పూర్తిస్థాయిలో ఉండడం సంతోషకారం అని వ్యాఖ్యానించారు. మహిళలు స్వచ్ఛందగా సభకు తరలిరావాలని కోరారు. తదుపరి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సమావేశంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సంపత్‌రావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అమరావతి, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ రాంమ్మోహన్,రైతు బంధు మండల కోఆర్డినేటర్ సురేందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మహిళ నాయకురాలు వనజరాణి, సర్పంచ్‌లు గారె నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని రైతులకు దూరం చేసేందుకు కేంద్రంకుట్రలు

సబ్సిడీ విద్యుత్ మోటర్‌ల పంపిణీలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయానికి దిగ్గులేని స్థితికి తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తూ సబ్సిడీలను ఎత్తేసే చర్యలకు పూనుకుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో రైతులకు 250 సబ్సిడీ విద్యుత్ మోటర్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాటాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని ముందువరసలోకి తీసుకెళ్తుండగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవసాయం నుంచి రైతులను దూరం చేసేందుకు పావులు కదుపుతుందని విమర్శించారు.ఎరువులపై రూ.10 వేల కోట్ల సబ్సిడీకి కుదించేసిందని, ఉపాధి హామీ పథకానికి రూ.30 వేల కోట్లకు తగ్గించిందని తెలిపారు. మరో వైపు పంటోత్పత్తులను కొనుగోళ్లపై చేతులెత్తేస్తుందని బియ్యం కొనుగోలు చేయకుండా ఎఫ్‌సీఐచే అనేకఆంక్షలు విధిస్తుందని, పత్తి కొనుగోళ్లకు సీసీఐకి కేవలం రూ.1లక్ష మాత్రమే కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు.

ఇలాఅయితే ఈ రెండు ప్రభుత్వ రంగసంస్థలు పంట ఉత్పత్తులను ఎలా కొనుగోలు చేయగలుగు తాయని ప్రశ్నించారు. కేంద్రం రైతును వ్యవసాయం నుంచి పొమ్మనలేక పొగబెడు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసా యానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీతీర్మాణం చేసి సీఎం కేసీఆర్ కేంద్రానికి లేఖ రాసి పంపితే ఇప్పటిదాకా కేంద్రం స్పందించలేదన్నారు. అనుసంధానం చేసినట్లయితే ప్రతి ఎకరానికి రైతుకు 50 నుంచి 100 టోకెన్‌లు వస్తే రైతుకు పెట్టుబడి భారంతగ్గుతుందని, కూలీలకు సరిపడా పనిదినాలు కూడా దొరుకుతాయన్నారు. ఇవి మరిచి ఏకంగా ఉపాధిహామీ పథకాన్నే ఎత్తేసే కుట్రలు చేసుందని దుయ్యబట్టారు. కూలీలు, రైతులు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈవ్యతిరేక చర్యలను 9నుంచి చేపట్టనున్న పోస్టుకార్డుయుద్ధంలో పాలుపంచు కోవాలన్నారు. నియోజకవర్గంలో పాకాల, రంగయ చెరువులకు గోదావరి నీళ్లు తీసుకొచ్చామని,కాళేశ్వరం ప్రాజెక్టుతో నేడు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా 300ల పైగా చెరువులను నింపుకొని రెండో పంటకు సవృద్ధిగా నీళ్లందిస్తున్నామని తెలిపారు. ఫలితంగా నియోజకవర్గంలో పంటోత్పత్తులు గణనీయంగా పెరిగుతున్నాయని అందుకనుగుణంగా సరిపడాలక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములను నిర్మాణం చేసి అందుబాట్లోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు.

రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా పైలెట్ ప్రాజెక్టును తీసుకొచ్చి రూ.7.51 కోట్ల విలువజేసే 5,010 యూనిట్‌ల సబ్సిడీ కరెంట్ మోటర్‌లను తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు 2,589 యూటిట్‌లను పంపిణీ చేశామని మిగతావి ధరఖాస్తులు ఇచ్చిన కొద్ది రోజుల్లోనే అందుతాయని తెలిపారు. కిందటేడాది వడగండ్ల వానకుపంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని త్వరలోనే నష్టపరిహారం రైతులకు అందిస్తామన్నారు. నిబంధనల రీత్యా కేంద్ర చట్ట ప్రకారం నష్టపరిహారం ఎకరాకు రూ.5,400 చెల్లించాల్సి ఉందని ఇది కొంత రైతుకుల ఊరట ఇచ్చినా జరిగిన నష్టం పూడ్చలేమని ప్రత్యేకంగా రైతులకు సబ్సిడీ పీవీసీ పైపులు అందించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. త్వరలోనే రూ.10వేల మంది రైతులకు పీవీసీ పైపులు అందజేస్తామన్నారు.

నియోజకవర్గ భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా ప్రతి రైతుకు వ్యక్తిగతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. వీటన్నింటిని రైతులు సద్వినియోగం చేసకోవాలని సూచించారు. మరిన్ని ఆశీస్సులు అందించినట్లయితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిర్విరామంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాధవత్తు వీరేంద ర్, నర్సంపేట, నల్లబెల్లి పీఏసీఎస్ మురాల మోహన్ రెడ్డి, చెట్టుపెల్లి మురళీధర్‌రావు, రైతుకో-ఆర్డినేటర్‌లు బుర్రి తిరుపతి, మోతె పద్మనాభరెడ్డి, కాట్ల భద్రయ్య, ఊడ్గుల ప్రవీణ్, నామాల సత్యనారాయణ పాల్గొన్నారు.

రామన్నపేట, రఘునాథ్ కాలనీలకు ఇండ్ల పట్టాలివ్వాలి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మండల పరిధిలోని రామన్నపేట 29వ డివిజన్ రఘునాథ్ కాలనీలో గత 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న 400 కుటుంబా లకు రాష్ట్ర ప్రభుత్వం 58 జీవో వర్తింపజేసి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ గోపికి వినతిపత్రం అందించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్ రఘునాథ్ కాలనీ సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టర్‌కు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరూరి కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన 125 గజాలలోపు ప్రభుత్వ భూము లలో నివాసం ఉంటున్న వారికి ఉచితంగా క్రమ బద్దీకరణ చేయాలనే నిర్ణయంను స్వాగతిస్తూ గత 25 ఏళ్లుగా రామన్నపేట మల్లికార్జునస్వామి దేవాలయ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న నిరుపేదలకు 58 జీవోను వర్తింపజేసి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, ఇటీవల ఆన్లైన్లో చేసుకున్న దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయ అధికారులు ,సిబ్బందితో ఇంటింటికి దరఖాస్తుల పరిశీలన చేసే స్వయంగా సర్వేలు నిర్వహించా రని, ఇందులో 2014 ముందున్న ఆధారాలు పేద ప్రజలు వారికి దరఖాస్తు తో పాటు చూపించడం జరిగిందని దరఖాస్తులను ఆ అమలులోకి వచ్చే విధంగా 58 జీవోను వర్తింపజేసే విధంగా చూడాలని కలెక్టర్ ని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోపి స్పందిస్తూ ఈ విషయాలపై ప్రభుత్వానికి నివేదిస్తామని ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర శ్రీనివాస్, మాదాసు వీరస్వామి, జన్ను యాకయ్య, దేసు కపిల్, దాసరోజు చెరమందచారి దరిపెల్లి కుమార్, సింగారపు సుమన్, నరాశి శంకర్, సౌరం ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం : అరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



మహిళల అభివృద్ధే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని జెఆర్ఆర్ గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధశాఖల మహిళా అధికారులు, మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే రమేష్ శాలువాలతో సన్మానించారు. అలాగే అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని అన్నిగ్రామాల్లో ముగ్గుల పోటీలు, క్రీడలు నిర్వహించి అందులో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళల అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలం గాణ రాష్ట్రంలో మహిళల పట్ల అపారమైన గౌరవం పెరిగిందని వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సంపత్ రావు, ఎంపీపీ లునావత్ కమల, జెడ్పీటీసీ బానోత్‌సిం గులాల్, తహశీల్దార్ కోమిఅజ్మీరా, ఎంపీడీవో చక్రాల సంతోష్ కు మార్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్ద కోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ స్టేట్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ - 2023లో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్, బ్రాంచ్ మెడల్స్ సాధించారు. కాజీపేట పట్టణంలోని సెంట్ ఫ్రాన్సిస్ హై స్కూల్‌లో సోమవారం క్రీడా పోటీలు నిర్వహించగా, కేజీబీవీ లో చదువుతున్న పీ. కల్పన, కే.హర్షిత, పి.శ్రావ్య, ఏ.అనూష మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. బి.త్రివేణి, ఎం.నవ్య శ్రీ, టి.ప్రేస్లీ, ఎం.రితిక ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. బి.సింధుప్రియ, పి.పూర్ణ, జె.రజిత, ఏం. చిన్నారి తృతీయ స్థానంలో నిలిచి బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరిని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి, పిఈటి కావ్య, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ రజనీకాంత్, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని పరిశీలించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలోని ఏనుగల్‌లో ప్రతిమ ఫౌండేషన్ (హాస్పిటల్) ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ శిబిరానికి రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో అక్కడ హెలి ప్యాడ్, సభా స్థలి, పార్కింగ్ స్థలాలు తదితర ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఆయన వెంట రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్‌జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిమక్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేయనున్న మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కేటీఆర్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 8న ప్రారంభిస్తారని అన్నారు. ఈ స్క్రీనింగ్‌ని మహిళలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతో నేరాలు లేని సమాజం

నర్సంపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వీ.శిరిష

నవతెలంగాణ-నర్సంపేట



చట్టాలపై అవగాహన పెంచుకొని నేరాలు లేని సమాజం కోసం కృషి చేయాలని నర్సంపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వీ.శిరిష అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీ డిగ్రీ,పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా జడ్జి శిరిష మాట్లాడారు. నేటి సమాజంలో నేరాలను నియంత్రించాలంటే ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పౌరులకు చట్టాలపై కనీస అవగాహన లేనందున అనేక నేరాలు చోటుచేసుకుంటునాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థినీలపై పలురకాల అత్యాచార, వేధింపువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిరోధించడానికి బాధ్యాతయుత పౌరులుగారాజ్యాంగంకల్పించిన చట్టాలపై అవగాహన, ఆచరణ ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే చట్టాలు వాటి అమలుపై అవగాహన పెంచుకొంటూ జాగురూకతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ ఏ.వనజ, ప్రిన్సిపాల్ రామరాజు, ఏవో ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రమేయం లేకుండా భూములు లాక్కోవద్దు

నవతెలంగాణ-పర్వతగిరి



టెక్స్ టైల్ పార్కులో రైతులకు ఇష్టం లేకున్నా రైతుల భూములు అన్యాయంగా లాక్కోవడాన్ని కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగాఖండి స్తుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. రైతులు ఎదురు తిరిగితే అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్లో పెట్టడాన్ని చూసి సోమవారం గీసుకొండ మండలంలోని టెక్స్‌టైల్ పార్కు దగ్గర రైతులను పరామర్శించడానికి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,గీసుగొండ ఎంపీపీ బొమ్మగాని సౌజన్య వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారు కానీ రైతులు భూములు ఇవ్వడం వల్ల కూలీగా మారి కుటుంబాలను పోషించుకొనేని పరిస్థితిలో ఉన్నారన్నారు. బంగారు తెలంగాణలో రైతుల పరిస్థితి ఇదని, గతంలో రైతుల దగ్గర భూమి తీసుకుని తొమ్మిది లక్షల 95000 రైతుకు ఇచ్చి కంపెనీ వాళ్లకు మాత్రం ప్రభుత్వము 80 లక్షలకు అమ్ముకుందని ఆరోపించారు.ఇప్పుడు కూడా రైతుల భూములు తీసుకొని మళ్లీ అలాగే అమ్ముకోవాలని చూస్తుందనిఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో టెక్స్‌టైల్ పార్కులో భూములు పోయిన వాళ్లకి వందగజాల భూమి రైతుకు కుటుంబంలో ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పారు కానీ ఇంతవరకు హామీని నెరవేర్చలేక పోయారని వారువిమర్శించారు. భూమి ఇచ్చిన రైతులు అనేక రకాలుగా నష్టపోయారని, రైతులకు కంపెనీవాళ్లతోటే డైరెక్టుగా డబ్బులు రావాలని డిమాండ్ చేశారు. మధ్యలో ప్రభుత్వం ద్వారా కాకుండా కంపెనీలు ఇచ్చే ధర ఇవ్వాలని మీకు సరైన న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రైతుల తరఫున పోరాడుతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కో-ఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్, ఎంపిటిసి బిక్షపతి, గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్, రైతులు సముద్రాల సంపత్, మల్లయ్య, దేవులపల్లి సులోచన, సముద్రాల పెద్దసాంబయ్య, సాంబయ్య, కుమారస్వామి, వెంకన్నలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్న మహిళలు

ఆత్మకూరు ఎంపీపీ సుమలత

నవతెలంగాణ-ఆత్మకూర్



మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిసున్నారని ఎంపీపీ సుమలత అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలకు పురుషులు కూడా మద్దతు ఇస్తున్నారని దీంతో మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్నారని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకుని రెండో సంతానంలో ఆడపిల్లలు అవుతే గర్భం తొలగించుకుంటున్నారని దీంతో మహిళల సంఖ్య తక్కువగా వుంటున్నదన్నారు. పీహెచ్‌సి డాక్టర్ స్పందన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ పేరుతో ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయనున్నారని తెలిపారు. మండలం లోని మహిళలు అందరూ ఈ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. జడ్పిటిసి రాధిక మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ఉండాలన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మావతి మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, ఎపిఓ రాజి రెడ్డి, ఎంపిటిసి భాగ్య, ఏపీఎం రజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అంగన్వాడీ టీచర్లు, విఓ అధ్యక్షురాళ్లు, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని రాజుపల్లి గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ రాయరాకుల మొగిలి తల్లి ఓదెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ గజ్జెల లావణ్య రాజు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.4వేల నగదు ఆర్థిక సాయం అందించారు. పంచాయతీ కార్యదర్శి పబ్బ సునీల్ పరామర్శించి రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. వార్డు సభ్యులు చింతా నిప్పుల నవత రమేష్, గొలుసుల సంధ్యా దేవేందర్, బొల్లినేని తిరుపతిరావు, మునిపాక కుమారస్వామి,మాదారపు రాజేశ్వర్, కోఆప్షన్ సభ్యులు మునిపాక ఐలయ్య సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించారు.





ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మహబూబాబాద్
సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా చైతన్య యాత్ర బస్సు బైక్ యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి కోరారు. సోమవారం మహబూబాబాద్ మండలం మాదాపురంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చేపూరి గణేష్, బ్రహ్మం, యాకన్న, పాండు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా దర్శన్‌సింగ్



నవతెలంగాణ-హనుమకొండ
బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, తెలంగాణ ఉద్యమంలో ప్రధానభూమిక వహించిన దర్శన్‌సింగ్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా నియమించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంఏ.రషత్ సోమవారం వరంగల్ అలంకార్ దగ్గర గల దర్శన్‌సింగ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించండి



నవతెలంగాణ-మహబూబాబాద్
స్త్రీ, పురుషసమానత్వంకై పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదని వ్యతిరేకంగాఉద్య మించాలని పీఓడబ్ల్యు జిల్లా కోశాధికారి సామ రజితపిలుపుని చ్చారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవంలో భాగంగా ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం కంబాలపల్లిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యక్రమమును ఉద్దేశించి సామరజిత మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాదాన్ని పెంచి పోషించడం కోసం పురుషాధిపత్యాన్ని బలం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని అంతేకాకుండా దళిత గిరిజన మైనార్టీలపై మహిళలపై అత్యాచారాలు దాడులు హత్యలు పెరిగిపోతున్న వాటిని అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగావిఫ్లమైందని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం మహిళలు ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు పత్తిపాటి రమణమ్మ ఎండి కవిత నాయకురాలు నీలమ్మ, సైదమ్మ, పూలమ్మ, జయమ్మ ఉమా, భద్రమ్మ, సరళ, రేణుక, పద్మ, స్వరూప, నసీమా, సైదమ్మ పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఆర్థిక వ్యవస్థను గమనించాలి



నవతెలంగాణ-సుబేదారి
భారతదేశం ఆర్థిక వ్యవస్థను ఎప్పటికప్పుడు విద్యార్థులు అవగతం చేసుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య విద్యార్థులకు సూచించారు. ఆర్ట్స్అండ్ సైన్స్‌కళాశాలలోని ఎంబీఏ (మేనేజ్మెంట్) విభాగం ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగత పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్యార్థులు నిత్యం వ్యాపార ధోరణి, ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక విధానం, పరిపాలన వ్యవహారాలు గమనించాలని ప్రతీ విద్యార్థి నిత్యం పత్రికలు చదవాలని, పత్రికల నుండి ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ పరిస్థితులు దిగజారిపోతున్నాయని దీనిని నిత్యం గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలపై ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ సీనియర్ జూనియర్ విద్యార్థుల పరిచయ కార్యక్రమం సోదర భావాన్ని పెంపొందించే విధంగా ఉండాలని ఆయన అన్నారు. ఎంబీఏ విభాగం అధిపతి డాక్టర్ కనకయ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సోమశేఖర్ తదితరులు ప్రసంగించారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడి



నవతెలంగాణ-కొత్తగూడ
సేంద్రియ ఎరువులను వినియోగించినట్లయితేఅధిక దిగుబడులు సాధించవచ్చని వనప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య అన్నారు. తానేస్వయంగా వర్మి కంపోస్టును తయారుచేసి సోమవారం మండలంలోని గుండ్రపల్లి లక్ష్మీపురంలోని తన వ్యవసాయ క్షేత్రంలో లోడి సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన గార్డెన్‌లోని మొక్కలకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాడుతున్న ఎరువులు వల్ల భూసారం పూర్తిగా లోపించి దిగుబడులు రాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. అందుకే ప్రతి రైతు ఎవరికివారు తమ పొలాల వద్ద వర్మి కంపోస్టును తయారు చేసుకొని సేంద్రియఎరువులతో అధిక దిగుబడులను పొందాలని సూచించారు.

ఎంఈఓ కార్యాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలి

నవతెలంగాణ-మహబూబాబాద్
ఖాళీ చేయబడిన డీఈవో కార్యాలయంలోకి ఎంఈవో కార్యాలయాన్ని తరలించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్ కోరారు. ప్రస్తుతం ఖాళీ చేయబడిన డీఈవో కార్యాలయం గతంలో ఎంఈవో కార్యాలయంగా ఉండేదని, నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా ఈ కార్యాలయాన్ని డీఈవో కార్యాలయానికి కేటాయించి ఎంఈవో కార్యాలయాన్ని పక్కనే ఉన్నటువంటి గుమ్ముడూరు ప్రాథమిక పాఠశాలలో గల ఒక గదిలోకి మార్చడం జరిగిందని అప్పటినుండి ఆ గదిలోనే ఒక పక్క తరగతులు మరోవైపు కార్యాలయ విధులు నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ విషయమై టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీన జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశామని ఇప్పటివరకు దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఖాళీ చేయబడిన డీఈవో కార్యాలయంలోనికి ఎంఈవో మహబూబాబాద్ కార్యాలయాన్ని తక్షణమే తరలించుటకు కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతో మహిళా సంరక్షణ

ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు



నవతెలంగాణ-మరిపెడ
పౌష్టికాహారంతోనే మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత బెడద తొలగుతుందని, ఆహార నియమాల్లో అధికంగా చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని, అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, ఆరేళ్ల వరకు పిల్లల సంరక్షణ ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుంటుందని ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మునిసిపల్ చైర్‌పర్సన్ సింధూర రవి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించికుని సోమవారం వారు మరిపెడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మరిపెడ క్లస్టర్ సీడీపీవో శిరీషా, బాలల సంరక్షణ అధికారి నరేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల, శిశు మాసోత్సవాలు, బాలల సంరక్షణ చట్టాల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై తొలుత పసి పిల్లలకు అక్షరాభ్యసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అరుణ రాంబాబు మాట్లాడుతూ ప్రతి మహిళా పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సమాజంలో స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణ నిర్మూలన మండల కో-ఆర్డినేటర్ ఎస్.కళ్యాణి, చైల్డ్ లైన్ కన్వీనర్ ఎన్.అరుణ, స్కిల్ ఫిజికల్ కో-ఆర్డినేటర్ బీ.సౌజన్య, సఖి కన్వీనర్ పి.విజయ, సూపర్‌వైజర్లు శ్రీలత, ఏ.శ్రీదేవి, కవితా కుమారి, రాణి, విజయలక్ష్మి, సుధా, పద్మ, విజయ, ఆర్.విజయ, రాజ్యలక్ష్మి నీరజ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని కష్టాలెదురైనా పార్టీని బలోపేతం చేస్తాం



నవతెలంగాణ-కొత్తగూడ
ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ అధ్యక్షులు కొండపల్లి రామచందర్‌రావు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తగూడ గంగారం మండలాల్లో ఇంటింటికి పర్యటించి తెలుగుదేశం చేసిన అభివృద్ధి, ఎన్టీఆర్ చేసిన సేవలను ప్రజలకు వివరించారు. అంతేకాకుండా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ టిడిపి కరపత్రను అందిస్తూ టీడీపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచిందే టీడీపేనని అన్నారు మహబూబాబాద్ జిల్లాలో, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గట్టి సుధాకర్, గంగారం మండల కన్వీనర్ జాడి సుగుణ, సీనియర్ నాయకులు బానోత్ భద్రు, లక్ష్మణ్, జరుపులనాజ, ఈసం రాజశేఖర్, అశోక్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్
మహబూబాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మున్సిపల్ కౌన్సిల్‌కు ప్రజలు సహకరించాలని చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో కాలేశ్వరంలో మురికినీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయించాలని కాలువలు తీయించాలని చైర్మన్ అధికారులను ఆదేశం చారు. సోమవారం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 19వ వార్డు అయ్యప్ప నగర్ వద్ద ము రికి నీరు ఖాళీ స్థలాల్లోకి వెళ్లి నిల్వ ఉండటంతో సమస్యను పరిశీలించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కో కుండా వెంటనే జేసీబీని పిలిపించి నీరు డ్రైనేజీలోకి వెళ్లే విధంగా కాలువ తీయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పంప్ హౌస్ తనిఖీ

మహబూబాబాద్ పట్టణంలోని గోపాలపురం కాలనీలోగల మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌ను చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పంప్ హౌజ్ వద్ద మోటార్ల పని తీరును పరిశీలించారు. పట్టణంలోని ట్యాంకులకు నీరందించే ప్రధానట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి నీటి సరఫరా వివరాలను తెలుసుకొని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. చైర్మన్ వెంట మున్సిపల్ డీఈ ఉపేందర్, ఏఈ సురేష్,మిషన్ భగీరథ అధికారులు రమణరావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బహుమతులు పంపిణీ చేసిన చైర్మన్

మహబూబాబాద్ క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు గత రెండు వారాలుగా నిర్వహిస్తున్న మున్సిపాలిటీ కప్ 2023 సీజన్-1 లో భాగంగా సోమవారం ఫైనల్ మ్యాచ్ సందర్భంగా 12వ వార్డు13వ వార్డుల మధ్య జరిగిన గ్రాండ్ ఫినాలే మ్యాచ్‌కు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందించారు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి , కౌన్సిలర్ జనార్ధన్ , గుండా రాజశేఖర్, గోగుల రాజు, 11వ వార్డు కౌన్సిలర్ గుగులోత్ బాలు, కాట భాస్కర్, స్పాన్సర్లు విజయ్, గౌస్, యశ్వంత్, ఆర్గనైజర్ జాకీర్ , క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

తునికాకు కట్టకు రూ.5లు చెల్లించాలి





నవతెలంగాణ-బయ్యారం
అఖిల భారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సూపరిడెంట్‌కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సంఘం జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన పేద ప్రజలకు వేసవి కాలంలో రెండవ పంటగా తునికాకు సేకరణ మీదనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. తునికి ఆకు మోడం కొట్టించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పాలకులు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతున్నారని, కానీ దానికి అనుగుణంగా తునికాకు కార్మికుల రేట్లు కూలి రేట్లు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తునికాకు సేకరించే క్రమంలో కార్మికులు ప్రాణాలు కూడా కోల్పోతున్న పరిస్థితి ఉంది కానీ ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియో ప్రకటించట్లేదని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న బోనస్ వెంటనే చెల్లించాలని, ఇతర పనులకు 30శాతం వెంటనే పెంచాలని, తునికాకు 50 ఆకులు కట్టకు రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్.కె మదా ర్, రామగిరి బిక్షం, బానోతు నరసింహ, తుడుం వీరభద్రం, మేకపోతులనాగేశ్వరావు, పూనెం లింగన్న, మంగీలాల్ కొమరయ్య, నూతక్కి భూషణ్ రావు, సువర్ణ పాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : యాభై ఆకుల తునికాకు కట్టకు రూ.5లు చెల్లించి ఏజెన్సీలో తునికాకు సేకరించి జీవనం సాగిస్తున్నా పేద కుటుంబాలను ఆదుకోవాలని ఎఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. తునికాకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ ఈ.రాముకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలకు తునికాకు సేకరణపై బ్రతుకుతున్న వారికి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా క్రమక్రమంగా తరిగిపోతున్నద నీ అన్నారు. తునికాకు సేకరణ సీజన్ ప్రారంభమైనప్పటి కీ నేటివరకు కూడా తునికాకు మోడెంను ఫారెస్ట్ అధికారులు కొట్టించకపోవడం వలన తునికాకు సేకరణ లభ్యం కాకపోవడం నామమాత్రంగా ఉందని అన్నారు. ఫారెస్ట్‌అధికారులు తక్షణమే తుని కాకు మోడెమును కొట్టించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షులు ఎస్. మనోహర్, నాయకులు ఎం మాన్య,సిహెచ్ గణేష్, రుక్మారావు, మంగీలాల్, రాందాస్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాధికారత సాధించాలి : సీతామహాలక్ష్మీ



నవతెలంగాణ-మహబూబాబాద్
ప్రభుత్వ సదుపాయాలను సౌకర్యాలను వినియోగించుకొని మహిళలు విద్య, ఉపాధి, ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ మర్నేని శ్రీదేవిరఘు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సీతామహాలక్ష్మీ కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా 23వ వార్డు ప్రజలు డాక్టర్ సీతామహాలక్ష్మీ, జెడ్పీసీఈఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీప్రసన్న, ఎస్సై దీపికారెడ్డి, డాక్టర్ సౌజన్య, డాక్టర్ సూర్యకుమారిలతోపాటు ఏఎన్ఎం, ఆశా, ఉపాధ్యాయినీలను శాలువాలతో సన్మానించారు. అనంతరం డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళామణులకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు మహిళలు పురుషులతోపాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీకో-ఆప్షన్‌సభ్యులు మహబూబ్ పాషా, నాయకులు మారినేని రఘు, 23వ వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్
కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రైమరీ మోడల్ స్కూల్‌ను ప్రారంభించారు. గ్రామంలో మంజూరైన కళ్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందచేసి తాళ్లపూసపల్లిలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.20 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.10 లక్షలతో సామానులు భద్రపరుచు గది, వాహనాలు నిలుపు స్థలం, ప్రహరీ గోడ, వైకుంఠ రథం, ఫ్రీజర్‌ను ప్రారంభించారు. ఉప్పరపల్లి గ్రామంలో రూ.16 లక్షలతో, కేసముద్రంలో రూ.16 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం (సబ్ సెంటర్) ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్ర మోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ విజితరవిచంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్‌అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ నెహ్రూరెడ్డి, ముదిరాజ సంఘం రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాదాపూర్ సత్యనారాయణరావు, విలేజ్ కేసముద్రం సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీలు ఉపసర్పంచ్‌లు, టౌన్ అధ్యక్షుడు వీరునాయక్, మండల, గ్రామ నాయకులు మిట్ట గడుపుల మహేందర్, మాజీ ఉపసర్పంచ్ భద్రునాయక్, మాజీ ఎస్టీసెల్ అధ్యక్షుడు భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాడైపోయిన కల్వర్టును పట్టించుకోని అధికారులు : సీపీఎం



నవతెలంగాణ-నెల్లికుదురు
మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ సబయార్డు ముందు ఉన్నపాడైపోయిన కాల్వర్టును ఆర్ అండ్‌బి అధికారులు పట్టించు కోవడంలో విఫలం చెందారని తక్షణమే రిపేర్ లేదా కొత్త నిర్మాణ పనులను నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఈ సంపల్లి సైదులు, కొంత మంది కలిసి పాడైపోయిన కల్వర్టు వద్ద నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిలకు మొరపెట్టుకున్న పరిష్కరించడంలో విఫలం చెందుతున్నారని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చెందారు తక్షణమే పర్మినెంట్ కల్వర్టును నిర్మాణం చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్నామని అన్నారు తక్షణమే కల్వర్టు సమస్య పరిష్కారం చేయాలి సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. మహబూబాబాద్ నుండి నెల్లికుదురుకు వచ్చే రహదారిలో కొన్నేళ్లుగా గుంతలు పడి రోడ్డు రిపేరులో ఉన్న పట్టించుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్లు గడిచినా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రులు జిల్లా స్థాయి కలెక్టర్ జిల్లా అధికార యంత్రాంగం మొత్తం కూడా ఈరహదారి నుండి రాజధానికి వెళ్లడానికి ఇదే రోడ్డు వాహనాలతో వెళుతున్నారని గతంలో ఇక్కడ కొన్ని వాహనాలు పడి దెబ్బలు తాకి హాస్పిటల్ పాలైనదాఖలు ఉన్నాయని అన్నారు. అయినప్పటికీ పట్టించు కోక పోవడం బాధాకరమని అన్నారు. రాత్రి వేళల్లో కల్వర్టును దాటాలంటే ప్రాణాల అరచేతిలో పెట్టుకొని దాటి ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టని యెడల సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బిచ్చ నాయక్ బొల్లం ఎల్లయ్య ఏర్పుల ఉప్పలయ్య మోహన్ రమేషు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న



నవతెలంగాణ-బయ్యారం
కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 2వ శాఖ పరిధిలో జనరల్ బాడీ సమావేశం జుజ్జురిశీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రెక్కలు ఆస్తిగా, చెమట చుక్కలే పెట్టుబడిగా, గొడ్డుచాకిరి చేసి మొత్తం సమాజానికి తిండి అందిస్తున్న శ్రామికవర్గం, వ్యవసాయ కార్మికులు, రోజురోజుకు ఉన్నవారు, లేరు లేనివారు, అని రెండు భాగాలుగా ప్రభుత్వాలు ప్రజలు చీల్చినారని, ఉన్నవారు మరింత ఉన్న వారిగా, లేనివారు, మరింత లేనివారుగా మారుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఆకలి, దారిద్రం, నిరుద్యోగం పెరిగి, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, వ్యవసాయ కార్మికులు తిండి, బట్ట, ఇల్లు, సాగుభూమి, కనీస వేతనం, ఉపాధి, విద్యా, వైద్యం లాంటి, కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలం, స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టడానికి 5 లక్షల రూపాయలు, అదే విధంగా వ్యవసాయ భూములకు పట్టాలు లేని వారికి పట్టాలు 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్, ఉపాధిహామీ పనులను 200రోజులకు పెంచాలని, కనీసం రూ.600 లు చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్చి 17న జరుగు జన చైతన్య యాత్ర జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.కళమ్మ, నాగశ్రీ, స్వరూప, నాగమణి, రేణుక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయి

నవతెలంగాణ-మరిపెడ
విద్యతో ప్రపంచస్థాయి గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం, విజ్ఞానం పెంపొందుతాయని, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళిక ప్రకారంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని గ్లోబల్ మోడల్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ జర్పుల కాలునాయక్ అన్నారు. సోమవారం పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి ఉన్నత చదువులకు తొలి మెట్టు వంటిదని, ఇక్కడ సరైన మార్గం ఎంచుకుంటే భవిష్యత్ బంగారు మయమవుతుందన్నారు. పది పరీక్షలకు నెల రోజులు గడువు ఉండటంతో ప్రతివిద్యార్థి సమయసారిని అనుసరించి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రతి విద్యార్థికి బాల్య దశలో పదో తరగతి ఎన్నో స్మృతులను పంచుతుందని, తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఆట పాట నిర్వహించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు షేక్ అఫ్జల్, కరస్పాండెంట్ బెన్ని థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శారదమ్మకు ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ-మరిపెడ
మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు సోదరి చెందిన నెమరుగొమ్ముల శారదమ్మ ఇటీవల అనారోగ్యం కారణల తో మృతిచెందారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, తదితరులున్నారు. అనంతరం మరిపెడ మండలం కుద్యతండా సర్పంచ్ భీమా నాయక్ సోదరుడు జాటోత్ భీమా నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మతి చెందటంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-కొత్తగూడ
ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సాదిరెడ్డిపల్లి ఎంపీటీసీ ననుబోతుల స్వప్న లింగన్న అన్నారు. సోమవారం మండలం లోని పోగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సాఫ్ట్ వేర్ ప్రదీప్ రెడ్డి సహకారంతో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ అజ్మీర మంగమ్మ రవి, ఎంపీటీసీ బైరబోయిన సదానం దం, కోనాపురం ఉపసర్పంచ్ తక్కెళ్ళప ల్లి దేవేందర్‌రావు, పిఎసిఎస్ డైరెక్టర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి చొరవతో నడికుడ మండలం రామకష్టాపురం గ్రామంలో విడతల వారిగా అభివద్ధి చెందుతుందని గ్రామ సర్పంచ్ పెండ్లి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకష్టాపురం గ్రామ సర్పంచ్‌గా గెలుపొంది నాలుగేళ్ల నుండి పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివద్ధి పదంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామంలోని ప్రతీవార్డుకు ప్రధానసమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు ఇప్పటి వరకు రోడ్లు వేయడం జరిగిందని ఇంకా సమస్యలు ఉన్న వాటిని కూడా వార్డు సభ్యులతో పరిశీలించి వాటిని గుర్తించి సమస్య పరిష్కారానికి కషి చేస్తామని అన్నారు.







ఎర్రగట్టు దేవస్థానానికి బీరువా వితరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధి బీఆర్ఎస్ నాయకులు చల్లవెంకటేశ్వర్‌రెడ్డి-భాగ్యలక్ష్మీ, తోట నాగరాజు సంధ్యా రాణి దంపతులు సంయుక్తంగా ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి బీరువాను అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చింతల లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంక టేశ్వర్లు, ధర్మకర్తలు సజన-శ్రవణ్, దేశిని భరత్, నాయకులు నంది శ్రీనివాస్, మూల దేవేందర్, పావురాల సమ్మయ్య, కత్తెరశాల ప్రశాంత్, మానుపాటి రమేష్, గొల్లపల్లి శ్రీకాంత్, వీసం సురేందర్‌రెడ్డి, పూజారులు అరుట్ల శ్రీధర చార్యులు, పార్థసారదాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

బోధకాలు వ్యాధిగ్రస్తులకు ఎండీడీపీ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు చొరవతో ప్రభుత్వ చీఫ్‌విప్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశానుసారం సోమవారం ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్‌లో ముఖ్య అతిథిగా 6వ డివిజన్ కార్పోరేటర్ చెన్నం మధుపాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, డాక్టర్లు ప్రేమలత, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, రాజేష్, సుశీలచంద్రశేఖర్, మున్సిపల్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ కిట్‌లను బోధకాలు వ్యాధిగ్రస్తులకు ఇంటి ఇంటికి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని కోరారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని వరికోలు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వరికోలు గ్రామ సర్పంచ్ సాధునిర్మల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ మచ్చ అనసూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూర్య మాట్లాడుతూ గ్రామస్తులంతా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపిఓ అఫ్జల్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, గ్రామ ముఖ్య నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలం తిరుమలగిరి గ్రామంలో స్థానిక సర్పంచ్ రంపిస మనోహర్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జడ్పీటీసీ రాధిక-రాజు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని కంటి వెలుగుతో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రికెట్ కిట్ అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ యువతకు సోమవారం బీఆంఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్ క్రికెట్ కిట్ అందజేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ సభ్యులను క్రీడల వైపు ప్రోత్సహించడం వల్ల వారి స్నేహభావం పెంపొందడానికి, శారీరక దారుడ్యాన్ని కలిగి ఉండడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కట్టబోయిన మల్లయ్య, చిన్నబోయిన హరీష్, ఎట్టి నరేందర్, బత్తుల శ్రీను, వెంకట్, వంశీ, నవీన్, లోకేష్, శ్రీకాంత్, నవీన్, బాలకష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తొర్రూరు పట్టణానికి చెందిన ముద్దసాని సురేష్ నియమితులయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ ఎన్నిక సమావేశం మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పెరక కులస్తుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. పెరక కులస్తులు అన్ని రంగాల్లో ముందు ఉండే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి అప్పగించిన మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య,రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు.

ఇనుగాల ట్రస్ట్ ద్వారా సహాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్ల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో ముగ్గురు మరణించగా సోమవారం ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయా కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ మొగిలిచర్ల కు చెందిన గణిపాక ఆశీర్వాదం, జెట్టి మైసమ్మ, గణిపాక సమ్మక్కలు మరణించగా సోమవారం కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆదేశాల మేరకు మతుల కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమరారెడ్డి, మొగిలిచర్ల అధ్యక్షుడు బెజ్జల కుమారస్వామి, నాయకులు పత్తిపాక తిరుపతి, గణిపాక శ్రీనివాస్ (మాజీ సర్పంచ్), గణిపాక ప్రభాకర్, రాజు, సురేందర్, మహేష్, కట్టస్వామి, కిషన్, స్వామి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్ల నియంత్రణపై పెద్దల తీర్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాలో సోమవారం అన్నారంషరీఫ్,పెద్ద తండా, దూపతండాలకు చెందిన ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు గ్రామ పెద్దలు కలిసి దర్గాలో జరుగుతున్న అక్రమ వసూళ్ల నియంత్రణపై తీర్మానం చేసుకున్నారు. ఈ తీర్మానంలో భాగంగా దర్గా నిర్వాహకులు, సిబ్బంది, ముజావర్లు చేసే అక్రమ వసూళ్ల దందా చేయవద్దని, ఈ పద్ధతిని అరికట్టే చర్యల్లో భాగంగా పలువురు ప్రముఖులు తీర్మానించుకున్నారు. భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని,హుండీల వద్ద భక్తులను ఇబ్బంది పెట్టకుండా టెండర్ రూల్స్ పాటించాలని నిర్ణయించుకున్నారు. అలాగే భక్తుల కోడి కందూరు,యాట కందూరు,వాహన పూజలు,కొబ్బరి కాయలు కొట్టే ప్రాంతాల వద్ద అధిక వసూళ్ల దందా,దోపిడీ చేసినట్లు తెలిసినా కమిటీ తీసుకునే నిర్ణయం మీదే పూర్తి అధికారంతో చర్యలు తప్పవని తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.బాబు, యాకయ్యా, మహబూబ్ అలీ, దయాకర్, రఘు, బిక్షానాయక్, రాములు, జడల కృష్ణ, ఎం.రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలురాసే విద్యార్థులకు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి పరీక్షా ప్యాడులు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, కన్న తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు,సీతాలక్ష్మీ, ఉపాధ్యాయ బృందం సదానందం, శ్రీనివాస్, శంకర్ బాయ్, కరుణ, కల్పన, నాగలత, విద్యార్థులు పాల్గొన్నారు.



దేశ ప్రగతిలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకం





నవతెలంగాణ-వర్ధన్నపేట

దేశ ప్రగతిలో మహిళా అధికారులు మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. అంతరాజతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని పీఆర్‌టీయూ టీఎస్ వర్ధన్నపేట మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మహిళ ఉపాధ్యాయనీల సన్మాన కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, ఎంపీడీవో రాజ్యలక్ష్మిలు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పిఆర్‌టి యుటిఎస్ మండల అధ్యక్షుడు తాటిపాముల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్నిరంగాల్లో రాణిస్తూ దేశంలో ప్రథమ నుండి మొదలుకొని వివిధస్థాయిలలో తమ వంతు పోషిస్తూ దేశాన్ని ప్రతిప్రగతి పదములో నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థి స్థాయి నుండి మొదలుకొని వివిధ స్థాయిలలో తమ వంతు పాత్రను పోషించడం ఎంతో గర్వకారణం అన్నారు.

వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అడప సురేందర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయనీలువృత్తి ధర్మాన్ని పాటిస్తూ విద్యా ప్రగతి తమవంతు పాత్రను పోషిస్తున్నారని వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. చెన్నారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం మాట్లాడుతూ పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ వారు వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకు సాగిపోతున్నారని అభినందనలు తెలిపారు. పిఆర్‌టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ మాట్లాడుతూ ఆర్థికపరమైన భారమైనప్పటికీ ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం నిరంతరం కషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమస్యల పరిష్కారానికి ఉద్యమ పోరాటాలే ఏకైక మార్గమని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. మండలంలోని రామారం శివారు ఎస్సారెస్పీ గుడిసెల కేంద్రంలో జరిగిన ఆపార్టీ జనరల్ బాడీ సమావేశం ఏరియా కమిటీ నాయకుడు దామెర సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రా ష్ట్ర కార్యదర్శి మామిండ్ల ర మేష్‌రాజా మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్వేష రాజకీయాలను తీవ్రతరం చేసిందని, ప్రజల్లో చీలిక తీసుకువస్తూ రాజకీ యాలు కొనసాగిస్తుందని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగంకల్పించిన పౌర హక్కులను కాలరాస్తుందని, రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. మనుస్మృతిని రాజ్యాంగంగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని, అన్ని రంగాల్లో ఫాసిజాన్ని చొప్పిస్తూ పరిపాలన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ బీజేపీ అధి కారంలోకి రావడం కోసం తీవ్రంగా శ్రమిస్తుందని, తెలంగాణలో బీజేపీ పెరుగుదల అత్యంత ప్రమాదక రమని, దాన్ని నిలువరించేందుకు వామపక్ష, ప్రగతి శీల, లౌకికశక్తులు ఏకంకావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ రక్షణకోసం, ప్రజాస్వామ్యా న్ని కాపాడుకునేందుకు ప్రజా ఉద్యమాలను బలోపేతంచేయాలనిపిలుపునిచ్చారు.

బ్రాంచి కార్యదర్శిగా గాజుల రవి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ బ్రాంచి కార్యదర్శిగా గాజుల రవి, సహయ కార్యదర్శులుగా పల్లకొండ సంపత్, సారంగపాణి, సభ్యులుగా మొగిలి, బాబురావు, సదానందం, మనోహర్, సమ్మన్న, నిర్మల, రవి, సంధ్య, హైమ, రాంబాబు, సాంబన్న, చందర్ ఎన్నికయ్యారని రమేష్ రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ మండల కార్యదర్శి గోల్కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి : జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-కాజీపేట

మహిళలు మానసిక సంఘర్షణలకు లోను కాకుండా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేటలోని ప్యారడైస్ ఫంక్షన్‌హాల్లో యాదలక్ష్మి అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని సోమవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిసిసిబీ చైర్మన్, కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు ,విద్యా వైద్యరంగంలో ఉపాధి కల్పనకు సంబంధించి ప్రతీ అంశము 2004 కాంగ్రెస్ సమయంలోనే జరిగినదని రానున్న రోజులలో విద్య వైద్య రంగంలో మహిళలు మగవారితో సమానంగా పోటీ పడాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పరంగా అభివృద్ధి చెందని మహిళలపై జరుగుతు న్న అఘాయిత్యాలపై షీ టీమ్స్ ప్రభావం చూపడం లేదన్నారు. మహిళలు మానసికంగా సంఘర్షనకు లోనూ కాకుండా ఆత్మస్థైతంతో ముందుకు వెళ్తు మనో ధైర్యంతో విజయాలు సాధించాలన్నారు. అనంతరం ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లను, మహిళా గ్రూపులను ఘనంగా సన్మానించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రయ్య, 62 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 62 డివి జన్ కార్పొరేటర్ విజయ శ్రీరాజాలి, నాయకులు శోభ, 47వ డివిజన్ కంటెస్టింగ్ కార్పొరేటర్ విజయ్, సత్యవరం మధుకర్, కుమార్ యాదవ్, సమ్మయ్య, మాజీ కార్పొరేటర్లు రమ, రవళి, అనిత తదితరులు పాల్గొన్నారు.

56వ డివిజన్‌లో తడి,పొడి చెత్తపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

56వ డివిజన్ జవహర్ కాలనీలో జిడబ్ల్యుఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛభారత్ తడి, చెత్త పొడి చెత్త అవగాహన కార్యక్రమం ఎస్‌వీఎస్ గేటెడ్ కాలనీ ఎస్‌వీఎస్‌హ్యాపీ హెూమ్స్ 100 హౌసెస్ గేటెడ్ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికికాలనీ అధ్యక్షులు కమిటీ నిర్వాహకులు సుందరాచార్య అధ్యక్షత వహించగా 56 డివిజన్ కార్పొరేటర్ సునీల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏ ఇంటిచెత్తను ఆ ఇంటి లోనే కంపోస్ట్ చేసుకోవాలి తడి చెత్తను పొడి చెత్తను ప్లాస్టిక్ ను వేర్వేరు చేసుకోవాలి, దాన్ని రీసైక్లింగ్ చేయాలి అనే నినాదంతోని 56 వ డివిజన్ వరంగల్ మొత్తానికి ఆదర్శ డివిజన్‌గా ఉండాలన్నారు. కార్పొరేటర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ చెత్తను రాంపూర్‌లోని యార్డులో వేయటం వలన అక్కడ 100 ఎకరాలపైన భూమి, గాలి , నీరు కలుషితమవుతుందన్నారు. దీంతో అనేక విపత్కర పరిణామాలు జరుగుతున్నాయి అన్నారు. ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి తడి చెత్తను రీసైకిలింగ్ ఎలా చేయవచ్చు అనేది ప్రయోగాత్మకంగా వివరించారు. మధ్యప్రదేశ్లోని ఇండోర్ పట్టణంలో జరుగుతున్నటువంటి చెత్త రీసైకిలింగ్ తర్వాత



వెజిటబుల్ గార్డెన్స్ రూఫ్ గార్డెన్స్ ఇండోర్ గార్డెన్స్ ఇండోర్ కంపోస్ట్ ఇండోర్ గార్డెన్స్ ఒక ప్రేరణగా తీసుకొని వరంగల్ పట్టణంలో జిడబ్ల్యుఎంసీ సహకారంతోనే వరంగల్ పట్టణవాసులు ప్రాంతాల్లో కూడా దీన్ని ఒక సవాలుగా తీసుకొని అంతటా అమలు చేయాలని కోరినారు.

అంధత్వ నివారణకు 'కంటి వెలుగు' దోహదం : ఎంపీపీ రాజేశ్వరీ



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'కంటి వెలుగు' పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొరిపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని చివరి రోజు ఆమె సందర్శించారు. కంటి వెలుగుతీరును, అద్దాల పంపిణీ రికార్డులను ఎంపీపీ పరిశీలించారు. అనంతరం గ్రామసర్పంచ్ గాజుల శోభ ప్రసాద్‌రావుఅధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శిబిరానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి పరీక్షలు నిర్వహించాలని, అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలన్నారు. కాగా గ్రామంలో 680 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 145 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 87 మందికి కంటి అద్దాల కోసం ఆర్డర్ పంపినట్లు పేర్కొన్నారు. ఈ నెల 8 న తొర్రూర్‌లో నిర్వహించే అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్రకార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నారని, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోమండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.ముజీబ్, మండల రైతుసెల్ ఉపాధ్యక్షుడు డోనాల రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రజిత, డాక్టర్ కౌషిల, కార్యదర్శి ఎడ్ల చిరంజీవి, సీసీ పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సోమిరెడ్డి, సీపీ డాకూరి చంద్ర రెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పెయింటింగ్ పోటీల్లో రాజు ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

జాతీయస్థాయి పెయింటింగ్ పోటీల్లో మండలంలోని హరిపిరాల హైస్కూల్‌కు చెందిన విద్యార్థి రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎం.రవి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ పీస్ కాంటెస్ట్ -2023 ఆధ్వర్యంలో 'ప్రపంచ శాంతి' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కుమ్మరి రాజు వేసిన పెయింటింగ్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం పాఠశాలడ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి మాట్లాడుతూ పాఠశాల నుండి విద్యార్థులు వరుసగా ఆరుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాజు వేసిన పెయింటింగ్ అంతర్జాతీయ స్థాయిలో కూడా బహుమతి గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి రాజును, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకరాచారి, శ్రీనివాస్, సంపత్, రమేష్, రాజేశ్వర్, చంద్రప్రకాష్ ,సంపత్ కుమార్, మహేందర్, శ్రీనివాసులు, తస్లీమ సుల్తానా, విజయలక్ష్మి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని మృతికి సంతాపం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మరిపెడ మండలశాఖ మాజీ ప్రధాన కార్యదర్శి సర్వర్ అకాల మృతికి ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా, మం డల శాఖపక్షాన చింతిస్తూ కుటుంబానికి సానుభూతి జిల్లా ఉపాధ్యక్షులు బలా ష్టి రమే ష్ తెలిపారు. అన్ని విషయాలలో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. మండల జిల్లా శాఖల పక్షాన సంతాపం ప్రకటించినైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి. రమేష్ మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్ గంగాధర్, శ్రీనివాస్, భూక్యా బాలాజీ, ఎస్.విద్యాసాగర్, జి.ప్రకాశం కే శ్రీనివాస్ వై.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఔషధ విజ్ఞాన దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



నేటి ఆధునిక కాలంలో వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరు గుండె జబ్బులతో బాధపడుతు న్నారని శ్రీనివాసహార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జయముకి ఫార్మసి కలశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఔషధ విజ్ఞాన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఫార్మాడి విద్యార్థిని విద్యార్థులు సిపిఆర్ ప్రాముఖ్యతను వివరిస్తూ సిపిఆర్ చేయవలసిన విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.సిపిఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సీపీఆర్ చేయవలసిన విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.పెద్దవాళ్ళకి, చిన్నపిల్లలకి చేయాల్సిన విధానం ఏరకంగా వేరువేరుగా ఉంటాయో పిల్లలందరికీ వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యా యులు డాక్టర్ ఎస్.వాసుదేవమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అశ్విన్ కుమార్, కళాశాల అధ్యాపకురాలు నిషాద్, ఫాతిమా, స్మిత తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం : కార్పొరేటర్ విజయశ్రీ

నవతెలంగాణ-కాజీపేట

డివిజన్ అభివద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలిఅన్నారు. డివిజన్ పరిధిలోని విష్ణుపురిలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ విజయశ్రీ రజాలి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్లు నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో దాస్, రమేష్, మొహంతీ, మధుకర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

నవతెలంగాణ-శాయంపేట

బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ అడ్డుకొని, వారి తల్లిదండ్రులను చైతన్య వంతులను చేసి బాల్య వివాహాన్ని నిరోధించాలని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం కమిటీ కన్వీనర్ కలకోట్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ ఏఎస్సై ఈ. శైలజ, కానిస్టేబుల్ ఎస్.స్వర్ణలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, అంగన్వాడి టీచర్లు రత్నమాల, శ్వేత, రమ, పుష్ప, అరుణ, కానిస్టేబుళ్లు కష్ణ, సతీష్, ఆశా కార్యకర్త రజిత, రాజేందర్, నరసయ్య పాల్గొన్నారు.

స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో స్మశాన వాటిక అభివద్ధి పనులతో పాటు కాలనీలోని అంతర్గత సిసి రోడ్ల పనులు ప్రారంభించాలని కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏ మేరకు సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 158లో 10 గుంటల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ స్మశాన వాటిక కోసం కేటాయించగా అందులో బర్నింగ్‌యార్డ్, కాంపౌండ్‌వాల్ నిర్మాణం, నీటి వసతి, స్నానపు గదుల నిర్మాణం చేపట్టాలని అనేకసార్లు అధికారులకు విన్నవించిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వరంగల్ వ్యవసాయ మార్కెట్ నుండి ఎన్టీఆర్‌నగర్ కాలనీ వరకు రూ.3 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైన్ పనులలో మిగిలిన రూ.27 లక్షలతో కాలనీలోని అంతర్గత సిసి రోడ్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, టిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, అభివద్ధి కమిటీ కోశాధికారి ఆర్మూర్ కుమార్, ప్రతినిధులు ఈర్ల రాజు, పల్లెపాటి రమేష్ రెడ్డి,పిట్ట సుధీర్ పాల్గొన్నారు.

పొదుపు సంఘాలతో ఆర్థిక అభివృద్ధి

నవతెలంగాణ-కాజీపేట

పొదుపు సంఘాలతో ఆర్థికంగా అభివద్ధి చెందుతారని శ్రీ సాయి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు చందరాజు జయపాల్ అన్నారు. కాజీపేట మండలం మడికొండ పరిధిలోని పలు గ్రామాల శ్రీ సాయి పురుషుల పొదుపు సంఘం 9వ వార్షికోత్సవ మహాసభలను మడికొండ నందు సోమవరం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదుపు సంఘం సమితి అధ్యక్షులు చందారాజు జయపాల్ మాట్లాడుతూ సంఘాలు సభ్యులకు సేవ చేయడం సంఘాలకు సమితి సేవ చేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఎఫ్ డివో సుమలత ఉపాధ్యక్షులు ఘనకులుఎడ్ల నగేష్, ఊకంటి రవీందర్ రెడ్డి, తరాలపల్లి అధ్యక్షులు ఎండి బషీర్, దేవాన్నపేట అధ్యక్షులు బొమ్మరమేష్, మడికొండ మాన్పాటి రమేష్, నారాయణగిరి వక్కల సుధాకర్, ముప్పారం కాశిరెడ్డి తిరుపతిరెడ్డి, రాంపూర్ పర్యవేక్షక అధ్యక్షులు వంగపల్లి వెంకటేష్, టేకులగూడెం సంధ్యాలరంజిత్‌లు పాల్గొన్నారు.

గండ్ర దంపతుల హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హయాంలోనే గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయని స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో 20 లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ అట్ల తిరుపతి, సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, వార్డు సభ్యులు గుర్రం సుధాకర్, మామిడి భద్రయ్య, నాయకులు వెంకన్న, తిరుపతి, ఆది రెడ్డి, రవిపాల్ రెడ్డి, భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.

నీటిసంపులో పడి నాలుగేళ్ల బాలుడు మృతి

నవతెలంగాణ-గార్ల



ప్రమాదవశాత్తు నీటిసంపులో పడి నాలుగేళ్ళ బాలుడు మృతి చెందిన విషాదసంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శేరిపురం చవిటి తండాకు చెందిన గుగులోత్ వీరన్న-బేబి దంపతుల కుమారుడు ప్రశాంత్‌కుమార్ (4)రోజులాగానే ఆదివారం సాయంత్రం ఆడుకుంటూ 6గంటల వరకు కనిపించకపోవడంతో గ్రామంలో తల్లిదండ్రులు రెండు గంటల పాటు గ్రామంలో, పరిసర ప్రాంతాలలో వెతికారు. ఎంతకి బాలుడు కనిపించకపోవడంతో ఇంటి సొంపులో చూడగ బాలుడు విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు బాలుడిని హుటాహుటిన మాను కోట ప్రభుత్వ ఆస్పత్రి తరలించగా వైద్యులు అప్పటికే బాలుడు మతి చెందారని తెలిపారు. ఆటలాడుకుంటూ బాలుడు అదృశ్యమై నీటిసంపులో పడి మృతి చెందిన బాలుడు ని చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ విలపిస్తున్న తీరు గ్రామంలో పలువురి ని కంటతడి పెట్టించాయి. బాలుడు తండ్రి వీరన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.

మోడల్ స్కూల్ హాస్టల్ ఓపెన్ చేయాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



మండలంలోని నమిలిగొండ గ్రామ శివారులో మోడల్ స్కూల్ ఇప్పటికీ ఓపెన్ చేయలేదని, కలెక్టర్ స్పందించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు అట్ల రాజు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు హాస్టల్ వసతి లేకపోవడంతో ఇంటర్ మీడియెట్ చదివే వారికి వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపగా, కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు చెప్పారు.

అపరిచితులకు ఆశ్రమం ఇవ్వద్దు : ఎస్సై

నవతెలంగాణ- తాడ్వాయి



అపరిచితులకు, సంఘ విద్రోహ శక్తులకు ఆశ్రమం ఇవ్వద్దని తాడ్వాయి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని కాల్వపల్లి గొత్తికోయగూడెంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీస్ బలగాలతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సాయంత్రం గొత్తికొయ గూడానికి చేరుకొని గుడిసెలలో సోదాలు నిర్వహించారు. ప్రతి వ్యక్తికి, మహిళలకు, యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మీకు ఏలాంటి ఇబ్బందులు వచ్చినా అధికారుల దష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని సూచిం చారు. గొత్తికోయ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గన్మెన్ అప్పల రమేష్, సీఆర్పీఎఫ్,సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రాష్ట్ర సదస్సు

- ఈనెల 8న తొర్రూర్‌కు మంత్రి కేటీఆర్ రాక
- రాష్ట్ర పంచా యతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పాలకుర్తి

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రాష్ట్ర సదస్సును ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచా యతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధుల సమీక్ష సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 8న తొర్రూరులో అంతర్జాతీయ



మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరులో మహిళలతో సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతున్నారని అన్నారు. తొర్రూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి మహిళా దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేసేందుకు మండలంలోని డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండలంలోని దర్దేపల్లి గ్రామైక్య సంఘానికి వరి నాటు యంత్రాన్ని అందజేశారు. కూలీల కొరతను నివారించేందుకు ఈ యంత్రం దోహదపడుతుందని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, డిఆర్డిఏ పి డి రామ్ రెడ్డి, ఏ పి డి నహరొరుద్దీన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతారావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు. ఏపిఎం రాచకొండ రమణాచారి, ఎంపీటీసీ, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన వీరమనేని సోమేశ్వర రావు, గాదెపాక ప్రశాంత్, బోనగిరి విజయలక్ష్మిలు ఇటీవలే అనారోగ్యాలతో మరణించడంతో సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధిత మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మరణించిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, సర్పంచు వీరమనేని యాకాంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ వీరమనేని సోమేశ్వర్ రావు, వార్డు సభ్యులు వీరమనేని హనుమంత రావు, నాయకులు ఎడవెల్లి కష్ణ, గజ్జి సంతోష్ కుమార్, వీరమనేని తిమ్మారావు తదితరులు పాల్గొన్నారు.

నాగేపల్లి, సండ్రుపల్లిలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని నాగేపల్లి సండ్రుపల్లి గ్రామాలలో ఆదివారం రాత్రి కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు నక్సలైట్ల అవసరం ఇప్పుడిక ప్రజలకు ఏమాత్రం అవసరం లేదని అన్నారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అడవులను పట్టుకొని తిరుగుతున్న సీపీఐఎంఎల్ మావోయిస్టు పార్టీ నక్సలైట్లను గ్రామాల్లోకి రానీయవద్దన్నారు. మావోలకు ఆశ్రయం కల్పించినా, సహకరించినా నేరస్థులు అవుతారని సూచించారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో మావోల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుం దన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి రెట్టింపు జరుగు తుందన్నారు. ఒకప్పుడంటే గ్రామాల్లో కరెంటు, రోడ్లు లేకపోయేవనీ, అప్పుడు ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ఆ సమస్యల నుంచే మావోయిజం పుట్టిందనీ, కానీ, ఇప్పుడు ప్రతి గ్రామానికి రోడ్లు, విద్య, వైద్యం, విద్య, వైద్యం సదుపాయాలు వచ్చాయన్నారు. ప్రతి మారుమూల పల్లెలో కూడా యువ కులు ఉద్యోగాలు చేసుకుంటూ స్థిరపడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో మావోయిస్టులు మళ్లీ ప్రజలను రెచ్చగొట్టేందుకు గ్రామాల్లోకి వస్తున్నారనీ, అసలు మావోయిస్టు పార్టీలోనే అంతర్గత విభేదాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. ఈ రాష్ట్రం నుంచి ప్రక్క రాష్ట్రంకు వెళ్లిన నక్సలైట్లను అక్కడి మావోలు తిరిగి ఇక్కడకు పంపిస్తున్నారన్నారు. తల దాచుకునేందుకు ప్రజల ను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్రామాల్లోకి అపరిచిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలు బాగా జరుగుతున్నాయనిప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



మంథని నియోజకవర్గ వర్గాన్ని సరస్వతి నిలయంగా మార్చడమే లక్ష్యం

- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు.

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా మార్చడమే తన లక్ష్యమని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. సోమవారం నసింహ శివ కిరణ్ గార్డెన్ లో మన ఊరు మన కోచింగ్ సెంటర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్స్ 1/2/3/4, ఎస్సై ,కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఈవెంట్స్ క్వాలిఫై అయ్యి మైన్స్ ఎగ్జామ్ కోసం సిద్ధంగా ఉన్న అభ్యర్థులకు జనార్దన్ రెడ్డి ఉచిత జాబ్ కోచింగ్ ను సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా క్వాలిఫై అయిన అభ్యర్థులకు సలహాలు, సూచనలు ఇచ్చి గ్రాండ్ టెస్ట్ మోడల్ పేపర్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. హైదరాబాద్ కు పోలేని వాళ్ళు, ఆర్థిక స్థోమత లేని వాళ్ళు, సౌకర్యాలు లేని వాళ్ళ కోసం ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సుమారు వెయ్యి మందికి కోచింగ్ ఇప్పించిన్నట్లు తెలిపారు. విద్యార్థులకు బస్ పాస్‌లు,కొద్ది రోజుల్లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమం దీనికి సంబందించిన సాఫ్ట్ వేర్ రెడీ అవుతుందన్నారు.

అధైర్యపడొద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది

- జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

మెడికో ప్రీతి కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కొడకండ్ల మండలం గిర్ని తండా గ్రామంలో డాక్టర్ ప్రీతి కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. ప్రీతి మృతి అత్యంత బాధాకరమని, ఈ ఘటన తనను కలిచివేసిందన్నారు. ఇలాంటి



ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందన్నారు. దోషులు ఎవరైనా ప్రభుత్వం గుర్తించి వారిపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

మాదిగల సంగ్రామ యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ఎంఆర్‌పియస్, ఎంయస్‌పి ఆధ్వర్యంలో మాదిగల సంగ్రామా యాత్ర ప్రారంభించారు. ఎంయస్‌పి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మంద కుమార్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజులో ఎస్సీ వర్గీకరణ చేస్తా మని 8 సంవత్సరాలుగా మోసం చేస్తూ వస్తుందని అన్నారు. బీజేపీన గ్రామంలో తిరగనివ్వకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ మండల నాయకులు బెల్లంపల్లి సురేష్ , అంబటిపల్లి సీనియర్ నాయకులు పత్తి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌హెచ్ఆర్‌సీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎలకంటి రాజు

నవతెలంగాణ-వెంకటాపూర్

జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్ఆర్‌సీ) రాష్ట్ర ప్రచారకార్యదర్శిగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన ఎలకంటి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ చైర్మన్ మహ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ఆర్సీఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర బశ్రీఎప్రచార కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్యకు, జాతీయ చైర్మన్ మహ్మద్ యాసిన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

హెూలీ సందర్భంగా జాగ్రత్తలు పాటించాలి

ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు

నవతెలంగాణ- గోవిందరావుపేట



మండల ప్రజలు హెూలీ పండుగ సందర్భంగా తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు అన్నారు. పస్రా పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహజసిద్ధమైన రంగులనే సాధ్యమైనంత వరకు వినియోగించాలన్నారు. సింథటిక్ రంగులతో స్కిన్ ఎలర్జీ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ప్రధానంగా హెూలీ పండగ ముగింపు సందర్భంగా కాలువలు చెరువులు కుంటలు ప్రాంతాల్లో ఈతకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈత రానివారు ఆ ప్రాంతాలకు వెళ్లడమే మానుకోవాలని సూచించారు. పండగను ఆనందంగా ఆడంబరంగా ఇంటిల్లిపాది జరుపుకోవాలన్నారు. ఏ ఇంటిలోనూ విషాదం అలుముకోకుండా చూడాలని, ఇది అందరి బాధ్యతగా గుర్తించి మసలుకోవాలని అన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రోడ్ క్రాస్‌ను మూసివేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



163వ జాతీయ రహదారిపై పసర పెట్రోల్ బంక్ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రోడ్ క్రాసింగ్ పాయింట్ ను వెంటనే మూసివేయాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి ఎన్ హెచ్ అధికారులకు లేఖ రాశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. మండలంలోని పసర పెట్రోల్ బంక్ ఏరియాలో ఏర్పాటు చేసిన రోడ్ క్రాసింగ్ పాయింట్ సక్రమంగా లేకపోవడం వల్ల తరచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురై మత్యువాత పడుతున్నారని అన్నారు. గత సంవత్సరం వ్యవధిలో సుమారు 8 మంది ద్విచక్ర వాహనదారులు ఒకే ప్రదేశంలో వాహన ప్రమాదంలో మతి చెందడం జరిగిందని అన్నారు. ఎన్నోసార్లు పోలీసులతో పాటు తను కూడా ప్రమాదాల నివారణ కోసం సంబంధిత ప్రదేశాన్ని మూసివేయాలని సూచించడం జరిగిందన్నారు. అయినా ఏదో ఒక రూపంలో ఎప్పుడో ఒకసారి తిరిగి దానిని తెరిపించడం మళ్ళీ ప్రమాదం జరగడం ప్రాణాలు కోల్పోవడం పరిపాటిగా మారిందని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా చూడాలని నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు చేసిన రోడ్డు క్రాసింగ్ పాయింట్లు మూసివేయాలని 163 వ జాతీయ రహదారి ఈఈకి ఈరోజు ఉత్తరం రాస్తున్నట్లు తెలిపారు. విలేకరుల ముందే జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి వివరణ తీసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకే తాను ఈ లెటర్ రాస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం కూడా చేస్తామని అన్నారు. మరో ప్రమాదం జరగక ముందే మరో ప్రాణం పోకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

గ్యాస్ రాయితీలో కోత ?

- ఒకవైపు పెంపు....
  మరో వైపు సబ్సిడీ తగ్గింపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్రము ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఎల్పీజీ సిలిండర్ ధరల అంశం ఉదాహరణ నిలుస్తోంది. ధరల పెంపుతోపాటు సబ్సిడీని తగ్గించింది. బీజేపీ ప్రభుత్వంలో సామాన్యులకు ఇంతటి గొరమైన పరిస్థితులను స్వాతంత్ర్య బారత దేశంలో ప్రజలు ఏనాడు ఎదుర్కోలేదు.ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేని కేంద్రము తమ వైఫల్యాలను ప్రజల నెత్తిన వేస్తోంది. సిలిండర్ ధరలను అమాంతం ఆకాశానికి ఎక్కించింది.ఇదేమిటని ప్రశ్నిస్తే దేశద్రోహులంటూ ముద్రవేసే పనిలో బిజెపి శక్తులు రాదంతం చేయడం విడ్డురంగా మారింది.సామాన్య ప్రజలకు మోయలేని విధంగా సిలిండర్ ధరలను పెంచింది. ఇందుకు విరుద్ధంగా దుష్ప్రచారం మొదలు పెట్టి ప్రజలను అయోమయానికి గురిచేస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చినప్పటికీ నేటికి సిలిండర్ ధర మూడింతలు పెరిగితే రాయితీ నాలుగింతలు తగ్గింది.కేంద్రములో బీజేపీ అధికారంలోకి వచ్చేనాటికి వంట గ్యాస్ ధర రూ.1241 ఉండేది.ఇందులో లబ్ధిదారుల వాటా రూ.414 మాత్రమే మిగతా రూ.827 కేంద్రము రాయితీ ఇచ్చేది.మోడీ అధికారంలోకి వచ్చేనాటికి ఎల్పీజి ధర కన్న రాయితీనే రెట్టింపు ఉండేది. కానీ తొమ్మిదేళ్ల బిజెపి పరిపాలనలో ధరలు మొత్తం తిరగబడ్డాయి.గ్యాస్ ధర అమాంతం పెంచి సబ్సిడీని భారీగా తగ్గించింది. సిలిండర్ ధర మూడింతలు పెరిగింది.సబ్సిడీ నాలుగింతలు తగ్గింది.2020 మే నెలలో రాయితీని రోజుకింత కోత విధించగా, చివరకు రూ.45.88కి చేరింది. ప్రస్తుతం మండలంలో వినియోగదారులు రూ.1179 చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే రాయితీ రూపంలో రూ.47 మాత్రమే వస్తోంది. అంటే ఎల్పీజి ధరలు పెంచడంతోపాటు రాయితీని రూ.730 వరకు కోత పెట్టిన ఘనత మోదీ సర్కారుకే చెల్లింది. మనకు ఎంతసేపు



పెరిగిన సిలిండర్ దరతోనే ఆందోళన చెందుతున్నాం.కానీ సబ్సిడీ కూడా లెక్కిస్తే సామాన్యులపై మోదీ ప్రభుత్వం మోపిన భారం రూ.1500, ఎల్పీజి ధర 2014లో రాయితీ పోను రూ.414 మాత్రమే ఉండేది.మనకిచ్చే రూ.827 రాయితీని కేంద్ర ప్రభుత్వమే భరించేది.ఇప్పుడు రూ.47 మాత్రమే బరిస్తోందంటే ప్రజలపై సబ్సిడీ కోత రూపంలో అదనంగా మోపిన భారం అక్షరాల రూ.780 ధర పెంచడంతోపాటు రాయితీ కోత రూపంలో సామాన్యుడి జేబుకు కేంద్రము రూ.1496 చిల్లు పెట్టింది.ఇంతటి గడ్డు పరిస్థితిని గతంలో ఏ ప్రభుత్వంలో చూడలేదు. మోదీ మాత్రం అమానవియంగా ప్రవర్తిస్తూ ప్రజల్లో విమర్శల పాలవుతున్నారు.సిలిండర్ రూపంలో మండలంలో పదివేల మంది ప్రజలపై రూ.భారం మోపింది.

మండలంలో రూ.40 లక్షల భారం...

.మండలంలో మొత్తం 8.341 కనెక్షన్లు ఉండగా ఇందులో దీపం పథకం కింద 850, ఉజ్వల కనెక్షన్లు వెయ్యి రెగ్లర్ (ఈఆర్ఎస్) కింద 3వేలు, సింగిల్ 2.291 ,డబుల్ 500 కనెక్షన్లు ఉన్నాయి.వంట గ్యాస్ ఎత్తివేయడంతో మండలంలో 7,341 వేల లబ్ధిదారులపై భారం రూ.40 లక్షలు పడనుంది.ఉజ్వల మినహా ఇతర కనెక్షన్లు ఉన్నవారు.నెలకొక్క సిలిండర్ చొప్పున తీసుకున్న ఏడాదికి 88.092 వేల సిలిండర్లు అవసరం.ఒక్కో సిలిండర్ పై ప్రభుత్వం అందజేసే రాయితీ రూ.45 చొప్పున లెక్కవేసిన ఏడాదికి రూ.39.64.140 లక్షల భారం పడనుంది.



జిల్లా భారత జాగృతిలో చేరికలు

నవతెలంగాణ- ములుగు

జిల్లా భారత జాగృతిలో సామాజిక సేవకురాలు బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకురాలు మాజీ మావోయిస్టు పుర్రి సరూప అలియాస్ సంధ్య, పూసల మంజుల సోమవారం చేరారు. భారత జాగతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవీందర్ వారిని ఆహ్వానించారు. జాగృతి సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కవితక్క చేస్తున్న మహిళ రిజర్వేషన్ పోరాటాలకు ఆకర్షితులై భారత జాగృతిలో చేరినట్లు వారు వెల్లడించారు.

కంటి వెలుగు అద్దాలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని సూరారం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. అంబటి పెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మసూక్ వలి ఏఎన్ఎంలు కనకదుర్గ శైలజ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ పూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూల్ కరెస్పాండెంట్ ఎమ్ఎమ్ శశి- కేపీ అన్నీ కుమారుడు సూర్యజిత్ శ్యామ్-స్నేహ రిసెప్షన్ సోమవారం జరిగింది. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సతీమణి మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ హాజరై వధూవరులను ఆశీర్వదించింది. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతామనోహర్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ పద్మ మండల ప్రజా ప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిలో కంటి వెలుగు

నవతెలంగాణ- కోల్ బెల్ట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కార్మికుల కోసం జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఐఏఎస్ ఆదేశానుసారం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. జిఎం కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు హాజరై డాక్టర్ తిరుపతిరావు సేవలు అందిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, సీనియర్ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



తాసిల్దార్‌కు తెలంగాణ రాష్ట్ర హెూలీయ దాసరి సంక్షేమ సంఘం వినతి

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల మండలంలోని హెూలీయ దాసరి కుటుంబ సభ్యులందరికీ సకాలంలో కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర హెూలీయ దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్ అన్నారు. సోమవారం ఆయన విలేర్లతో మాట్లాడుతూ పోలియో దాసరి సంఘం సభ్యులందరూ కుల ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే ఆలస్యం చేయకుండా సకాలంలో అందజేయాలని తాసిల్దార్ కోల చంద్రమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం తాసిల్దార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రేండ్ల అశోక్ జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బొల్లు లక్ష్మి మండల అధ్యక్షుడు తీరుపల్లి రమేష్ సంగం సభ్యులు ముత్యాలు యాదగిరి వెంకన్న ముత్యాలు సోమయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక..

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ఉమ్మడి మండలం లోని పంకెన గ్రామనికి చెందిన బీఆర్ఎస్‌లోని 20మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారకి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నాన్న, మండల యూత్ అధ్యక్షులు దండర రాజేందర్, సర్పంచ్ శ్రీనివాసు రెండు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్ల అశోక్‌కు సేవ రత్న నేషనల్ అవార్డ్

నవతెలంగాణ-మహదేవపూర్



ప్రజలకు వైద్య సేవలు, కరోనా కాలలో పేదలకు నిత్యా వసర సరుకులు పంపిణీ, కరోనా బాధితులను గుర్తించి అవగాహన సదసస్సులు ఏర్పాటు చేసి వారికి సలహాలు సూచనలు ఇవ్వడం తదితర సేవలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ జిల్లా ఆర్ఎంపీ వైద్యులు దొడ్ల అశోక్‌కు సేవ రత్న నేషనల్ అవార్డు-2023 లభించింది. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో అతవికి అవార్డు ఇచ్చి సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. సోమవారం ఆయనకు మహదేవ్ పూర్ మండల వైద్యులు, కొదురుపల్లి సర్పంచి కోట లక్ష్మి సమ్మయ్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పి జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య, రాష్ట్ర ఈసీ మెంబెర్ వంగ కుమారస్వామి, రమేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



లేగ దూడలు పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం.తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ 10 లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర గోశాల ప్రిపరేషన్ అధ్యక్షుడు గాడి పెళ్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక చోట్ల పేద రైతులకు లేక దూడలు పంపిణీ చేయుటకు రైతులకు అండగా నిలిచి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు రైతులకు, గోషాల ప్రతినిధులకు పశుగ్రాసం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గోశాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్, గోశాల సూపర్వైంటల్ దుర్గం, రోజా, గోశాల నిర్వాహకులు దేవా, గణేష్, సర్పంచ్ పొన్నాల జ్యోతి, నాగరాజ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి జెడ్పీ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

వరంగల్ హన్మకొండ లోని హెల్త్ ప్లస్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మహాదేవపూర్ మండలం అన్నారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నపురెడ్డి మల్లారెడ్డి, రిలీఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహాముత్తారం మండల రిపోర్టర్ పంతకాని సూర్యనారాయణ, తన వ్యక్తిగత డ్రైవర్ నీలం దేవేందర్‌రెడ్డి తండ్రిసమ్మయ్య అనారోగ్యంతో ఎంజీఎంలో చికిత్స పొందుండగా మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.



కోటగుళ్ళకు వెండి కిరీటాల బహుకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల కు గణపురం మండల కేంద్రానికి చెందిన పాసికంటి సూరక్క లింగయ్య దంపతుల కుమారుడు పాసికంటి రామకష్ణ భవాని దంపతులు రూ.16వేలతో వెండి కిరీటాలను సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వెండి కిరీటాలను బహూకరించిన లింగయ్య రామకృష్ణ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

విద్యార్థులను పరామర్శించిన 'గోవింద్‌నాయక్'

నవతెలంగాణ - ములుగు

విష ఆహారం తిని ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ సోమవారం పరామర్శించారు. మండలంలోని మల్లంపల్లి సమీపంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు అల్పాహారం తీసుకున్న తరువాత క్రమ క్రమంగా 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై తీవ్ర కడుపు నొప్పితో జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఆసుపత్రికి ఆయన వెళ్లి విద్యార్థులను పరామర్శించి వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి విద్యార్థులకు ట్రీట్ మెంట్ విషయంలో ఎక్కడ కూడా వెనుకాడకుండా చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మీది భాస్కర్, బల్గురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సుమన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-మట్టెవాడ

ఎండలు ముదురుతున్న వేళ బాటసారులకు, వాహనదారులకు దాహన్ని తీర్చే ఉద్దేశంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా చలివేంద్ర కేంద్రాన్నీ సుమన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబులెన్స్ యూనియన్ అధ్యక్షులు కోట సంజీవ గౌరవ అధ్యక్షులు వెలిగం సత్యనారాయణ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్ తన తమ్ముడు సుమన్ జయంతిని పురస్కరించుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగి బంధువుల దాహన్ని తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓనర్స్ డ్రైవర్ సూపర్వైజర్లు కుమార్, గౌస్, సత్యం, వినయ్, దీపక్, యూసుఫ్, ప్రసాద్ ,చిరంజీవి, చింటూ, తదితరులు పాల్గొన్నారు.







100శాతం పన్నులు వసూలు చేయాలి : జోనా

నవతెలంగాణ-వరంగల్



100 శాతం ఇంటి పనులను వసూలు చేయాలని డిప్యూటీ కమిషనర్ జోన అన్నారు. బల్దియా పరిధి నక్కలగుట్ట సర్కిల్లో సోమవారం ఆర్ఐలతో సమావేశం నిర్వహించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్ర తి ఇంటికి వెళ్లి ఇంటికి వెళ్ళాలన్నారు. సరియైన సమయంలో ఇంటి పన్ను చెల్లించకుంటే జరిమానా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భరత్ చంద్ర, అన్వేష్, శ్రీకాంత్, నవనీత్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కాజీపేట



భార్య కాపురానికి రావడంలేదని ఉరి వేసుకుని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన పూర్తి వివరాలు మేరకు బీహార్ రాష్ట్రం నలందజిల్లా కాయల మండలం దయన్‌చౌక్ గ్రామానికి చెందిన రావికాంత్ కుమార్ సింహ(26) కాజీపేట డీజిల్ కాలనీలో నివాసం ఉంటూ డీజిల్ షెడ్‌లో టెక్నీ షియన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత 10 నెలల క్రితం అతనికి వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య మనస్పర్ధల కారణంగా గత నాలుగు నెలల క్రితం మృతుని భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. భార్య కాపురానికి రాదని విషయాన్ని మనసులో పెట్టుకొని రవికాంత్ కుమార్ ఆదివారం రైల్వే క్వార్టర్స్ లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని సోదరుడు కవికాంత్ కుమార్ సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు.

రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-కాజీపేట



రైలు కిందపడి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథ్ పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కాజీపేట జీఆర్‌పీ ఎస్‌ఐ అశోక్ కుమార్ తెలిపిన వివరాల మేరకు వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కొండోజు సాంబలక్ష్మి (60) ఫిబ్రవరి 28న ఆమె రెండో కూ తురు స్వప్న ఇంటికి రఘునాథపల్లికి రావడం జరిగింది. గత కొంతకాలంగా సాం బలక్ష్మి అనారోగ్యం సరిగాలేక పోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం 4గంటల సమయంలో రఘునాథపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్‌రైలు కిందపడి ఆత్మహత్యచేసుకొని మరణించినట్లు తెలిపారు.మృతురాలి కొడుకు రాజేంద్ర చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ

మహిళా దినోత్సవం రోజున ప్రపంచ మనుగడకు సృష్టికి జీవనాధారమైన మహిళామూర్తుల కోసం ఉచిత వైద్యసేవలను నిర్వహిస్తున్నట్లు మండి బజా రులోని ఉస్మానియా ఆసుపత్రి అధినేత ప్రముఖ డయాబెటాలజిస్ట్, ఫిజీషియన్ డాక్టర్ మహమ్మద్ అజీత్‌పాషా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సేవలందించాలనే ఉద్దేశంతో తమవంతుగా ఉస్మానియా ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం రోజు కన్సల్టింగ్ సేవలను పూర్తి ఉచితంగా అందిస్తున్నామని మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు.

శ్రీ రాం సాగర్ నీటిని పాకాల ఏటికి విడుదల చేయాలి

నవతెలంగాణ-గార్ల



స్దానిక పాకాల యేటిలో నీరు లేకపోవడం వలన పంటలు ఎండి పోతున్నాయని వెంటనే శ్రీ రాం సాగర్ నీటిని విడుదల చేయాలని వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పాకాల చెక్‌డ్యాంకు శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలని పాకాల ఏటిలో రైతులు,సిపిఐ నాయకులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం పూర్తిగా రాక ముందే యేటిలో నీరు పూర్తిగా ఎండిపోవడంతో ఏటి పరిసర ప్రాంతాలలో వందలాది ఎకరాలలో రైతులు వేసుకున్న వరి పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.వరి పంటలు ఎండిపోవడంతో పాటు సమీప ప్రాంత గ్రామాలలో భూ గర్భ జలాలు అడుగంటి పోవడంతో ప్రజలు, పశువుల కు త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పాకాల ఏటికి శ్రీ రాం సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు. ఆందోళన నిర్వహించిన వారిలో రైతులు, నాయకులు ఎస్. ప్రవీణ్ కుమార్, జి.వెంకటేష్,ఐలయ్య,జె.వెంకన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని మెచరాజుపల్లి ఎంపీపీఎస్‌లో సోమవారంస్వయం పరిపా లన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి హాజయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకరోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగామారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించే కార్యక్రమాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. ఎంఈవోగా కోటగిరి తేజస్వి, ప్రధానో పాధ్యాయులుగా బానోత్ లావణ్య, మరికొం దరు బాలబాలికలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా తమతోటి విద్యార్థులకు తమ తమ నైపుణ్యాలతో విద్య భోధన బోధించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మట్టపల్లి సంపత్‌రావు అధ్యక్షతన జరిగిన స మావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలిశాల లక్ష్మీ దేవేందర్‌రావు, పాఠశాల ఎస్‌ఎంసీ ఛైర్మన్ కోటగిరి కిరణ్ కుమార్, ఉపాధ్యా యులు దేవేందర్, చంద్రశేఖర్, భాస్కర్, జీవన్, శ్రావణి పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియూ నూతన జిల్లా కమిటి ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో సోమవారం జరిగిన భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా మహాసభలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఐఎఫ్టియు నూతన జిల్లా కమిటి అధ్యక్షులుగా ఎస్.కె మదార్, ఉపాధ్యక్షులుగా ఏపూరి వీరభద్రం, భూక్యా లింగ్యా, ప్రధాన కార్యదర్శిగా శివారపు శ్రీధర్, సహాయ కార్యదర్శులుగా మాధంశెట్టి నాగేశ్వరరావు, పి. రాజమల్లు, కోశాధికారిగా సావడి దుర్గాప్రసాద్, కమిటీసభ్యులుగా వాసం శ్రీరాములు, ఎం.లక్ష్మినారాయణ, తేజావత్ శోభన్, దొడ్డి తిరుమలేష్, పులిగిళ్ళ బాలమల్లు, కట్ల నాగరాజు, బట్టమేకల రాజు, మిట్టగడపల వెంకన్న, ఎండి.మదార్, రామడుగు శ్యామల, బొమ్మగాని వెంకన్న, భూక్యా రాము, ఐలబోయిన దశరథం, చేపూరి సత్యంలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...దేశ కార్మిక వర్గానికి నష్టం కలిగించే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేస్తుందని, బడాపెట్టుబడి దారులు, వ్యాపారస్తులకు కొమ్ము కాస్తు కార్మిక వర్గానికి తీరని నష్టం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు.

అంతే కాకుండా అసంఘటిత రంగ కార్మికులకు భద్రతతో కూడిన చట్టాలు చేయాలని కార్మికులు అనేక సంవత్సరాల నుండి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో ఉంటున్నాయని వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి అసంఘటిత రంగ కార్మికులకు భద్రతతో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

మహిమాన్వితుడు ఎర్రగట్టు వెంకన్న స్వామి

నేటి నుంచి ప్రారంభంకానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు - మార్చి 7 నుంచి 11 వరకు జాతర వేడుకలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిమాన్వితుడు శ్రీఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి (ఎర్రగట్టు) జాతర ఉత్సవాలు మంగళవారం హోళీ పర్వదినం నుంచి ప్రారంభంకానున్నాయి. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతోంది. కోరినవారికి కొంగు బంగారంగా వరములనిచ్చే స్వామివారిని దర్శించుకునేందుకు వివిధప్రాంతల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. సుమారు 3వేల సంవత్సరాల క్రితం నుంచే ప్రతియేట శ్రీఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి జాతర ఎంతో వైభవంగా జరుగుతూ వస్తున్నట్లు కాకతీయులకు పూర్వమే ఈ క్షేత్రము ఎంతో వైభవంగా విలసిల్లినట్లుగా చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారి సమీపంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబాల క్రాసురోడ్డు సమీపంలోని ఎర్రగట్టు గుట్టపైవెలసిన శ్రీఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి జాతర ప్రతిసంవత్సరం మార్చి నెలలో హెూళీ ఫాల్గుణ పౌర్ణమి రోజున ప్రారంభమై ఐదు రోజుల పాటు కొనసాగుతుంది. జాతర ఉత్సవ వేడుకల సమయంలో కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు.

హోళీ పర్వదినం నుంచే జాతర

ప్రతి యేట హోళీ పర్వదినం రోజు నుంచే ఎర్రగట్టు జాతర కొనసాగుతూ వస్తోంది. హెూళీ రోజున ప్రారంభమై ఐదురోజుల పాటు జాతర ఉత్సవ వేడుకలు జరుగుతాయి. హోళీ పర్వదినం సాయంత్రం హసన్‌పర్తి, భీమారం గ్రామాల దేవాలయాల నుంచి శ్రీఅలివేలుమంగమ్మపద్మావతి సమేత శ్రీనివాసుడి ఉత్సవమూర్తుల విగ్రహ ప్రతిమలతో ఊరేగింపుగా గుట్టకు చేరుకుంటాయి. జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీవారి కళ్యాణ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో కళ్యాణాన్ని నిర్వహించడంతో జాతర వేడుకలు ప్రారంభమవుతాయి. హోళీ పర్వదినంతో ప్రారంభమై ఐదురోజుల పాటు శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తారు.

ఉమ్మడి గ్రామాల నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు

శ్రీఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవాలయం హసన్‌పర్తి రెవెన్యూ శివారులో ఉండగా స్వామివారి జాతర ప్రాంగణం భీమారం రెవెన్యూ శివారులో ఉంది. దీంతో ఇరుగ్రామాల ప్రజలు ఉమ్మడిగా జాతర వేడుకలను నిర్వహిస్తారు. హెూళీ పర్వదినం నుంచి ఐదు రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవ వేడుకలకు హసన్‌పర్తి, భీమారం గ్రామాల దేవాలయాల్లోని వెంకటేశ్వరస్వామి, అలివేలుమంగమ్మపద్మావతి సమేత శ్రీనివాసుడి ఉత్సవ మూర్తులను ఎర్రగట్టుగుట్టకు తీసుకువస్తారు. హసన్‌పర్తి నుంచి పెద్ద రథచక్రాల బండి మీద, భీమారం నుంచి చిన్న రథ చక్రాల బండి మీద ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఊరేగింపుగా సాయంత్రం 5 గంటలకు బయలుదేరి ఎర్రగట్టు గుట్టకు తీసుకువచ్చే ఆనవాయితీ కొనసాగుతోంది. ఇరు గ్రామాల నుంచి తీసుకొచ్చిన ఉత్సవమూర్తుల ను జాతర ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో రాత్రి 11-48 గంటలకు పూర్వఫాల్గుణి నక్షత్రయుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీస్వామివారి కళ్యాణం నిర్వహించడంతో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి.

ఐదు రోజుల ఉత్సవాలు

కళ్యాణోత్సవం మొదటి రోజు 7వ తేదీ మంగళవారం రాత్రి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద చక్రముల బండ్లలో జాతర ప్రాంగణానికి చేరుకొని ద్వజస్తంభం చుట్టూ ప్రదిక్షణలు చేసి స్వామివారి కళ్యాణాన్ని చూసి తరించి మొక్కులు చెల్లించుకుంటారు. 8వ తేదీ రెండవ రోజు బుధవారం మేకలు, గొర్రెలు, పోతులతో చిన్న రథచక్రాల బండ్లతో గుట్టకు చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. 9వ తేదీ మూడవ రోజు గురువారం స్వామివారికి విశేషపూజ, కుంకుమార్చనలు, హారతి, ప్రసాద వినియోగము, 10వ తేదీ నాల్గవరోజు వారంస్వామివారికి క్షీరాభిషేకం, అర్చనలు, 11వ తేదీ ఐదవ రోజు శనివారం స్వామివారి ఉత్సవ మూర్తుల ప్రతిమలు ఇరు గ్రామలకు తీసుకొని వెల్లడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయి.

భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి

దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి.కిషన్‌రావు వివిధ ప్రాంతల నుంచి జాతరకు వచ్చే భక్తులకు





అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి.కిషన్‌రావు, దేవస్థానం చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తెలిపారు. భక్తుల కోసం ప్రత్యేకంగా ఆర్‌టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారిపై ఉండడంతో హన్మకొండ బస్టాండు నుంచి జాతరకు ప్రాంగణం వరకు ఆర్‌టీసీ వారు ప్రత్యేకంగా బస్సులను నడిపిస్తున్నారని తెలిపారు.

దేవాలయ ప్రాంగణంలో టీటీడీ కళ్యాణ మండపంతోపాటు నవగ్రహాలు,శివాలయం,అభ యాంజనేయ స్వామిదేవాలయం, గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేశకండన కోసం ప్రత్యేక స్దలం, జాతర మొదటి రోజున నిర్వహించే కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తుల కోసం ప్రత్యేకంగా టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పోలీసు బందోబస్తు

ఐదు రోజుల పాటు జరిగే జాతర వేడుకల కోసం ఆలయ నిర్వాహకులు బారీ ఏర్పాట్లు చేశారు. తాగునీటితోపాటు రాత్రి వేళలో గుట్టపైకి వెళ్లే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా వీధి దీపాలను ఏర్పాటు చేసారు. గుట్టపైకి మెట్లు ఎక్కేక్రమంలో భక్తులకు ఏవిధమైన ఆటంకాలు కలుగకుండా ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. జాతర ప్రాంతంలో దొంగతనాల నివారణతో పాటు పోకిరీల ఆగడాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు నిఘాను పెంచారు. మఫ్టీలో పోలీసు గస్తీని ఏర్పాటు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ దయాకర్ తెలిపారు. భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జాతర ప్రాంగణంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు పై సమావేశం



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నీట్ వరంగల్ నందు ర్యాగింగ్ చట్టం, యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు పై సోమవారం కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి రమణరావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాగింగులకు పాల్పడకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు కొరకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల హాస్టల్ సందర్శించి విద్యార్థుల భద్రత కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది అన్నారు. ర్యగింగులకు పాల్పడడం అనేది చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ డీన్ వెల్ఫేర్ పులి రవికుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్‌డాక్టర్ హరి, వార్డెన్ మురళీమోహన్, కాజీపేట సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై శ్వేత తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-పెద్దవంగర

ఇటీవల నిర్వహించిన మహిళా క్రీడోత్సవాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన బహుమతులు అందజేశారు. సోమవారం మండలంలోని చిట్యాల రైతు వేదికలో కొనసాగుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని వారు సందర్శించి మాట్లాడారు. ఈ నెల 8న తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతున్నారని, మహిళలు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో సీసీ సుధాకర్, ట్రైనర్ తగురు శ్రీలత, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఆకుతోట జ్యోతి, సీఏలు అనపురం మమత, బీఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగులగాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కొండ చిలువల కలకలం



నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రం శివారులో నాలుగు కొండచిలువ పాములు కలకలం సృష్టించాయి. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం శివారు కోమటికుంట సమీపంలో ఎస్సారెస్పీ కెనాల్ ఫీడర్ ఛానల్ కాలువలో సోమవారం నాలుగు కొండచిలువ పాములు ప్రత్యక్షమయ్యాయి. దాంతో స్థానిక రైతులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య స్నేక్‌పిక్చర్స్, స్థానికుల సహాయంతో కెనాల్ కాలువలో ఉన్న కొండ చిలువలను బయటికి తీశారు. తదుపరి అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. గత కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో కొండచిలువ పాములు ఉన్నాయని అనుమానం ఉందని స్థానికులు తెలుపుతున్నారు. ఈ కారణంగా వ్యవసాయ పనికి కూలీలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా చివరికి కొండచిలువ పాములు కనిపించడంతో స్థానిక సర్పంచ్ ప్రత్యేకచొరవ చూపి పాములనుసంబంధిత అధికారులకు అప్పగించి తమ బాధను తీర్చాడని ఆనందంవ్యక్తం చేశారు. సర్పంచ్ స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నియోజకవర్గంలోని పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో ఈ నెల 8న నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్‌ని మహిళలు ఉపయోగించుకోవాలని అ న్నారు. 9,10 తేదీల్లో కూడా ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుం దని వచ్చిన వారికి మధ్యాహ్న భోజనంతో పాటు ప్రయాణ ఖర్చులు ఉంటాయన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిల కుమారుడు,బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు గండ్ర గౌతంరెడ్డి ఏర్పాటు చేసిన జిఎంఆర్‌ఎం ట్రస్ట్ ద్వారా యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ ఒంటేరు వనమ్మ వీరస్వామి అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ విన్ మోటార్స్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంసోమవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని మాట్లాడారు.

జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఏరియా ఆసుపత్రి రోగులకు, అటెండెంట్ లకు ఉచిత భోజన వసతి అందించడమే కాక, యువతకు డ్రైవింగ్ పై ఉచిత శిక్షణ అందించి లైసెన్సులు కూడా ఇప్పిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఎంపిటిసి అజ్మీర ఉమారఘుసింగ్, ఉపసర్పంచి అజ్మీర జోయ్, మాజీ ఎంపిటిసి తరాల రాజమౌళి, నాయకులు రఘుపతి, రాజు, కిరణ్, చరణ్, అశోక్, బిక్షపతి, రంజిత్ పాల్గొన్నారు

ప్రజావాణికి బాధితుల ప్రదక్షిణలు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వచ్చిన బాధితులే మళ్లీమళ్లీ వస్తున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 82 ఫిర్యాదుల లో ఇంజనీరింగ్ విభాగం 14 టౌన్ ప్లానింగ్ విభాగం 39 , పన్నుల విభాగం 14, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం10 నీటి సరఫరా విభాగం 05 లు వచ్చాయి.

32 డివిజన్ వివేకానంద కాలనీ స్టేజి ముందు మొరం పోయించాలి. పెద్దమ్మ గడ్డ కమ్యూనిటీ హాల్ చుట్టూ మట్టి పోయించి, కరెంటు మీటర్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. 29వ డివిజన్ రఘునాథ కాలనీలో 400 కుటుంబాలకు ఇంటియజమాని పేరుతో ఇంటి నెంబర్లు ఇవ్వాలని సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఒకటో డివిజన్ నారాయణ నగర్ లో మురికి కాలువను నిర్మించాలి. శ్రీనగర్ కాలనీలో బతుకమ్మ మైదానంలో కాపాడాలి. 29వ డివిజన్ రామన్నపేటలో ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్,డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి,జోనా, ఎస్ఈలు కే. రావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న,బయలజిస్ట్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

రాబోయే రోజులు తెలుగుదేశానివే : గన్నోజు

నవతెలంగాణ-సంగెం(గీసుగొండ)



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులు తెలుగుదేశానివే అని పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. తెలుగుదేశం రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు గీసుగొండ మండలంలో ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం సోమవారం ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిలో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక అభివద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రపంచానికే తెలియపరిచేలా హైటెక్ సిటీ, సాఫ్ట్ వేర్ రంగాన్ని అభివృద్ధిపరిచి, తెలుగు ప్రజలు గర్వపడేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని, తెలుగుదేశానిదని ఆయన అన్నారు. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితులలో ప్రజలకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ అగుపిస్తుందని ప్రజలందరూ కార్యోన్ముఖులై గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టపగలే ఐమాక్స్ లైట్ల జిగేలు - పట్టని అధికారులు

నవతెలంగాణ-మట్టెవాడ



రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెతకు సరిపోలేల ప్రజల సొమ్మును మున్సిపల్ కరెంటు బిల్లుల పాలు చేస్తున్నట్లుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారుల తీరుఉంది. అసలే ఎండలు మండిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్తు బిల్లుల మోతతో సామాన్యులు గిలగిలలాడుతుంటే పట్టపగలే విద్యుత్ ఐమాక్స్ లైట్లు వెలుగులతో విద్యుత్ వధా అవుతూనే ఉంది. అవేమి తమకు పట్టనట్లుగా గ్రేటర్ మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో సోమవారం సెంట్రల్ ఐమాక్స్ లైట్ల జిగేలులు ఉదయం నుండి ఏకధాటిగా వెలుగుతూనే ఉన్నాయి.

అటువైపు నుండి వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆఖరికి మున్సిపల్ సిబ్బంది చూసుకుంటూ వెళ్లారే తప్ప విద్యుత్ వధాను అరికట్టలేకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ఈ సంఘటనతో తేట తెల్లం అయ్యింది. ఒక్క యూనిట్ ధర పది రూపాయలకు సమానంగా ఉన్న ప్రస్తుత పరిస్థితులలో ఉదయం నుండి ఏకధాటిగా వెలుగుతున్న సెంట్రల్ ఐమాక్స్ లైట్ల వల్ల విద్యుత్ వధా అవుతుంది. చివరికి ఈ భారం నగర ప్రజల పైనే పడుతుందే తప్ప అధికారులకు పోయేదేమీ లేదని ప్రజలు మండిపడుతున్నారు ఇకనైనా పట్టపగలు లైట్లు వెలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోనిబ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాదగాని ఉప్పల య్య కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని గ్రామయూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించినట్లు యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చేన్నబోయిన శ్రీనివాస్ తెలిపారు సోమవారం బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాధగాని ఉప్పలయ్య కుటుంబని యూత్ కాంగ్రెస్ సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతి చెందిన కుటుంబానికి అండగా ఉంటామని తన వంతు కషి చేస్తామని తెలిపారు ఆయన మతి గ్రామానికి తీరనిలోటన్నారు. ఆయన గ్రామంలో ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు మతిచెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరినట్లు తెలిపారు వీరి కుటుంబానికి యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు రాము, పెరుమాండ్ల కిరణ్, తెప్ప శ్రీకాంత్, సాగర్, మురళి, చంటి, మజీద్, రంగన్న, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తన్మయత్వానికి లోనయ్యారు. మండలంలోని పెర్కవేడు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో పాఠాలు బోధించారు. ఈసందర్భంగా హెచ్ఎం గారె కృష్ణమూర్తి మాట్లాడుతూ నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విష యంలో స్వీయఅనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపా రు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒకలక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చు కునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. పదవతరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలి మెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చేవిధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్యాం సుందర్, గోవర్ధన్, రమేష్, కుమారస్వామి, రాధ, మహేశ్వరి, అన్వర్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్
8
మంగళవారం 07 మార్చి 2023







కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. సోమవారంగంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ఆర్థిక సహా యం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగా ఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంత్రివెంట నాయకులు ఆంజనేయులు, హరీష్ యాదవ్, కుమార్ యాదవ్, చెరుకు సత్యం ఉన్నారు.

పాత్రికేయుడి కుటుంబానికి చేయూత

నవతెలంగిణ-కేసముద్రం రూరల్

అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయుడి తండ్రిని పరామర్శించి ఆ కుటుంబానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆర్థిక చేయూతనందించారు. సోమవారం సమ్మయ్యగౌడ్ మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు రవిచంద్ర ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగితెలుసుకున్నారు. భవిష్యత్‌లో ఏ అవసరం ఉన్నా సహకరిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, మంద సాయిబాబా,పెద్దగోని వెంకటేశ్వర్లు, సామల నర్సయ్య,సోమ మధు, తండ అనిల్, అన్నెపాక వెంకన్న, ఎసళ్ళ సత్యనారాయణ, ఎసళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సత్యంస్కూల్ చిన్నారుల నృత్యాలు



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జిల్లాకేంద్రంలో గల సత్యం పబ్లిక్ స్కూల్‌లో సోమవారం జరిగిన కలర్స్ ఆఫ్‌లైఫ్-2023 కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయని స్కూల్ కరస్పాండెంట్ చెరుకు వేణుప్రసాద్, హన్మకొండ బ్రాంచ్ ప్రిన్సిపల్ ప్రవలికారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూసీ ప్రొఫెసర్ హరికృష్ణ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు నాటికలు, డాన్స్ ప్రదర్శించడం వల్ల భవిష్యత్‌లో ఎక్కడైనా ఎప్పుడైనా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. కరస్పాండెంట్ చెరుకు వేణు మాట్లాడుతూ 15 ఏళ్ల నుండి సత్యం పబ్లిక్ స్కూల్ నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నమని, దీనికి తోడు ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో అభివద్ధి చెందడానికి ఈలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. హన్మకొండ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత పదిహేను రోజులు నుండి విద్యార్థులు నాటికలు డాన్స్ ఎంతో కష్టపడి నేర్చుకున్నారని ఈ సందర్భంగా వారిని ఆమె అభినందించారు. వరంగల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలుగం సరిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కూల్ దశలోనే అన్ని రంగాల్లో రానించటానికి కషి చేయాలని,ఇదే సరి అయిన వయస్సు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ సమ్రిన్, హబీబా, గౌతమి,శ్రీదేవి , షాహీన శ్రీవాణి,మేఘన, కావ్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పబ్లిక్ గార్డెన్ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

పబ్లిక్ గార్డెన్ సమస్యలను పరిష్కరించాలని పబ్లిక్ గార్డెన్ అధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్ అన్నారు. సోమవారం కలెక్టర్ సిక్త పట్నాయక్ ను కలిసిన పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి పబ్లిక్ గార్డెన్ సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ లో వాకింగ్ ట్రాక్ వెడల్పు చేసి ఇటుకపొడి,ఇసుక, కంకరపొడి మిశ్రమంతో లేయర్స్ పోసి రోలర్స్ నాణ్యమైన పద్ధతులలో లెవలింగ్ చేయాలి అలా కాకుండా ట్రాక్ వెడల్పు చేసి మొరంతో ఎత్తు పంపులుగా లెవలింగ్ చేయడం జరిగింది. ఇలా అసంతప్తిగా వాకింగ్ ట్రాక్ చేయడం వలన వాకర్స్ అందరూ ఇబ్బందులతో మోకాళ్ళ నొప్పులకు గురవుతున్నారు. వాకర్స్ కొరకు రెండు గేట్ల దగ్గర వాకర్స్ , ప్రజల దాహార్తి తీర్చడానికి వాటర్ ప్యూరిటీతో కూలింగ్ ఫ్రిజ్ లు, అనారోగ్య సమస్యలతో వాకింగ్ వచ్చే వాకర్స్ కొరకు పబ్లిక్ టాయిలెట్స్ స్త్రీలకు పురుషులకు వేరువేరుగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. పబ్లిక్ గార్డెన్ భద్రత కొరకు గార్డెన్ లో గార్డెన్ చుట్టూ ఎలాంటి అసాంఘికమైన కార్యక్రమాలు ,టూ వీలర్స్ దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ట్రాక్ చుట్టూ ఎఫ్ఎం రేడియో తో సౌండ్ బాక్సు ఉండేవి వాటిని మరలా ఏర్పాటు చేయాలని గ్రీనరీ ,ఫ్లవర్ ప్లాంటేషన్ తో మెయింటైన్ చేయాలని ప్రస్తుతం ఎండాకాలం కారణంగా వాకింగ్ ట్రాక్ పై విపరీతమైన దుమ్ము లేస్తుంది గనుక వాకర్స్ ఆరోగ్య రీత్యా ప్రతిరోజు వాకింగ్ ట్రాక్ పై వాటర్ క్యూరింగ్ చేయించాలని కోరారు. పూర్తిస్థాయిలో సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని పై వినతి పత్రంలో ఉన్న సమస్యలన్నీ స్మార్ట్ సిటీ డెవలప్మెంట్లో చేస్తామని హామీలు ఇచ్చినవే అని తెలుపుతూ కలెక్టర్ ను వేడుకొంటూ వినతి పత్రాన్ని అందించడం జరిగింది .

అదేవిధంగా ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పబ్లిక్ గార్డెన్ అధ్యక్షులు ,మహిళా కార్యవర్గ సభ్యులచే అడ్వాన్స్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు పూల బోకేతో కలెక్టర్ సిక్త పట్నాయక్ కు గౌరవపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్, చీఫ్ అడ్వైజర్స్. బూరుగడ్డ సతీష్, జన్ను దేవానందం ఉపాధ్యక్షురాలు శ్రీకు చంద్రకళ గారు జాయింట్ సెక్రెటరీలు, పద్మజా దేవి లయన్,స్వర్ణలత, మన్సూర్ లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో సాధికారత సాధించాలి

మహిళల అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్





నవతెలంగాణ-వర్ధన్నపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేటలోని లక్ష్మీ గార్డెన్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి సంబరాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులను, అన్నిశాఖల మహిళా అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన పితస్వామిక భావజాలం మూలంగా ఆడపిల్ల లు, మహిళలు తీవ్రమైన వివక్షకు గురికాబడుతున్నా రని ఇది మన సమాజనికి మన బిడ్డల భావిషత్‌కు ఎంత మాత్రం మంచిదికాదని తెలిపారు. పుట్టుక అ నేది ఎవరు తమకు తాము నిర్ణయించుకునేది కాదు కాబట్టి స్త్రీ, పురుష వివక్ష అనేది ఖండించాల్సిందేననిస్పష్టం చేశారు. ఏ సమాజంలో అయితే స్త్రీలు గౌరవించబడతారో ఆ సమాజం నాగరికంగా అభివద్ధి చెందినట్లని పేర్కొన్నారు. స్త్రీలను, బాలికలను సమున్నతంగా గౌరవించి వారిని ఆదరించడం ప్రతి పురుషుడి యొక్క కనీస ధర్మమని తెలిపారు. విషయాలు దష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రి కేసీఆర్ స్త్రీలు అన్నీ రంగాలలో ముందుండాలని వారికి సమాజంలో సమాన స్థానం, గౌరవం దొరకాలని గొప్ప ఆలోచనతో ఎన్నో కార్యక్రమాలు రూపకల్పన చేసి చిత్తశుద్ధితో అమలుపరిచి ఆడబిడ్డలలో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల మహిళా అధి కారులు, సిబ్బంది, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఆర్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో14వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సహస్రావధాని బ్రహ్మశ్రీ గరికపాటి నర్సింహరావు ఉపన్యాసం ఆద్యాంతం తల్లిదండ్రులు, విద్యార్థులలో నూతనోత్తేజాన్ని నింపింది. గరికపాటి మాట్లాడుతూ ఈ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యను బోధిస్తున్నందుకు చాలాసంతోషకరమైన విషయమన్నాడు. పాఠశాలలో విద్యార్థులు బావి భారత పౌరులుగా తయారు కావడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పాఠశాల స్థాయిలో ఒత్తిడి లేకుండా విద్యను బోధించినట్లైతే విద్యార్థులు సులభంగా విద్యనభ్యసించడానికి ఉత్సాహం చూపుతారని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి పాఠశాల స్థాయిలో సంగీతం, సాహిత్యం, ఆటల పోటీల నిర్వహణ, వక్తృత్వ పోటీలు, నృత్యాలు నాటికలు మొదలైనవి విద్యార్థులచేత నిర్వహించినట్లైతే విద్యార్థులలో మార్పులు వచ్చి వారికి జ్ఞానంతో పాటు, సమాజం పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు స్వశక్తితో ఎదగాలికాని తోటి విద్యార్థులను అణగతొక్కుతూ ఎదగకూడదన్నారు.

పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో తెలుగు శతక పద్యాలను విద్యార్థులకు వివరించి అందులో నీతిని గ్రహిం చేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. భారత రామాయణ, భాగవత గ్రంథాలను విద్యార్థులకు వివరించాలని చెప్పారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను ఎప్పటికప్పుడు జ్ఞప్తికి తెచ్చుకోవడం వల్ల అది ఎల్లప్పుడు మన మదిలో ఉంటుందని దానిని మరిచిపోయే ఆస్కారం ఉండదనిఇ తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ప్రేమను తెలుసుకోవాలని తద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని అన్నారు. అంతేకాకుండా విలువలతో కూడిన విద్యను నేర్చుకుంటూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్రమీద ఆధారపడుతుందని వివరించారు. విద్యార్థులు భాగుంటేనే దేశం బాగుంటుందని విద్యార్థులు తమ తల్లిదండ్రులనే కాకుండా మూడు తరాల వాళ్లను గుర్తు చేసుకోవాలన్నారు. పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను మార్కులకోసం ఒత్తిడి చేయకూడదని వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

పాఠశాల చైర్మన్ శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మారుతున్న మార్పులకనుగుణంగా విద్యార్థులు జ్ఞానాన్ని పొందాలన్నారు. ఎల్లప్పుడు జ్ఞానాన్ని అర్జించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడితో కూడిన విద్యను అభ్యసించవద్దని నిలకడగా రాణించాలన్నారు. నిరంత అభ్యసన వల్లే ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు వారి వారి లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగవచ్చని తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు రఘుగురూజీ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులకు పాద పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రఘు గురూజీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పుట్టుక, పెంపకంలో తల్లిదండ్రులు ఎంతో బాధను, వ్యయ, ప్రయాసలకుకోర్చి ఎదుగుదలలో ఎంతో కీలకమన్నారు. మానవుడు పుట్టినప్పుడు తనతల్లి ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూ చివరకు తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా బిడ్డకు జన్మనిస్తుందని ఏచిన్న అపాయం కలిగినా ఎంతో విలవిలలాడుతూ ఆ సమస్యను గట్టెక్కిస్తుందన్నారు. తండ్రి తన బాధలన్ని దిగమింగుకుంటూపిల్లల ఎదుగుదలలో ఎంతో కీలకమైన పాత్రను పోషించుతారన్నారు. అందుకే తల్లిదండ్రుల పట్ల ఆ ప్యాయత, గౌరవ మర్యాదలను ఎల్లపుడు కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకుఅతిథులచే బహుమతులను అందజేసి అభినందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్యాంక్ ముందు మహిళల నిరసన



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో మహిళా సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. అరిపిరాల గ్రామానికి చెందిన శ్రీకష్ణ సంఘం గత పది సంవత్సరాల నుండి కొంతమంది మహిళలు శ్రీకష్ణ గ్రూపుగా ఏర్పడి వారు తీసుకున్న లోను పూర్తి చేసుకుంటూవస్తున్నారు. గతంలో తీసుకున్న లోనుకు రెగ్యులర్గా ప్రతినెల మహిళా సంఘం లోన్ కట్టి మళ్లీ కొత్తలోని కోసం ఆ సంఘంలోని పదిమంది గత కొన్ని రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు. తిరుగుతున్న శ్రీకష్ణ గ్రూప్ సభ్యులను గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ అల్లాడ సుజిత అసభ్యంగా మాట్లాడుతున్నారని రుణం గురించి వెళ్లిన ప్రతిసారి వాళ్ళ ఇష్టం వచ్చిన పదాలను వాడుతున్నారని మహిళా సంఘం వారు తెలిపారు. అలా తిరిగాక పదిమందికి రూ.10 లక్షలలోను మంజూరు చేయగా ఆ పది మందిలో ఐదుగురికి మాత్రమే మేనేజర్ లోను ఇచ్చినది మిగతావారు మేడం మాకు ఎందుకు మాకు లోన్ ఇవ్వడం లేదని అడగగా అందులో ఇద్దరు మహిళల భర్తలు క్రాఫ్ లోన్ తీసుకున్నారు అని చెప్పి వారి రుణాన్ని నిలిపివేసినట్లు బ్యాంక్ మేనేజర్ పేర్కొన్నట్లు చెప్పారు. వల్లపు మాధురి భర్త లింగన్న, ఎర్రబోయిన మాధురి భర్త నాగయ్యల పేర్లపై క్రాప్ లోన్ బాకీ ఉండడంతో బ్యాంకు మేనేజర్ మంజూరు చేసినటువంటి రూ.10 లక్షల రుణంలో రూ.4 లక్షలు నిలిపివేసి శ్రీకష్ణ సంఘ సభ్యులను ఇబ్బందికి గురిచేస్తుందని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘంలో ఉన్న వారందరికీ సమానంగా రుణాలు ఇవ్వాలని క్రాప్‌లోనుకు మహిళా సంఘాలకు సంబంధం ఏమిటని ఈవిషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తమను ఇబ్బందులకు గురిచేస్తున్న మేనేజర్‌పై అధికారులు చర్య తీసుకొని మాకు రుణం ఇవ్వాలని మహిళలు గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు.

ఘనంగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మానుకోట నియోజకవర్గ నాయకులు,భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ 40వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేపట్టిన అనంతరం బాణసంచా కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజెపి మండల అధ్యక్షుడు చందు రాజకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లని పాపారావుతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని అన్నారు అండగా ఉంటూ జీవనానికి కొనసాగిస్తున్నారని అన్నారు ఎంతోమంది అనాథలకు ఆదుకున్నారని తెలిపారు. ఇలాంటి గొప్ప వ్యక్తి ఆయన హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.అంతేకాకుండా తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.మానుకోటలో హుస్సేన్ నాయక్ నేతత్వంలో బిజెపిని బలోపేతం చేస్తామన్నారు.

మదనతుర్తిలో...

బిజెపి నేత హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలు మదనతుర్తి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు కందుకూరి నరేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరంబోయిన సురేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు వంగాల రామచందర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శివసాయిగౌడ్, నాయకులు సుందర్, లక్ష్మణ్, జల్లే రమేష్ తుప్పతూరి యాకాంబరం,రాసయాకిరెడ్డి,గొప్పగాని శ్రీను, మల్లేష్, సారంగం వెదునూరు శ్రీనివాస్, ఉమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబాలు













నవతెలంగాణ-హసన్‌పర్తి

పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబాలు అని సుజాత విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారాంకర్ణ అన్నారు. మండల కేంద్రం సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాలుష్య రహిత హెూళీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచదేశాలు అనుసరిస్తున్నాయంటే మన సంస్కృతి గొప్పతనం ఎంటో యువత ఆలోచించాలన్నారు. మన పూర్వీకుల నుంచి అనాదిగా వస్తున్న సాంప్రదాయాలను భవిష్యత్తుతరాలకు అందించాలన్నా రు. మన పండుగలు ప్రకృతితో మమేకమైనవని వాటిలో ఎన్నో ఔషదగుణాలు కలిగి ఆరోగ్యానికి మేలు చేసే పదార్థాల వినియోగం ఉందన్నారు. పాశ్చాత్య పోకడలతో రసాయన పదార్థాల వాడకంతో ఆరోగ్యాలను పాడు చేసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మణ్, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ.వెంకట్ ఎస్.పూర్ణచందర్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, అరుణ, జి.సంధ్య, సిహెచ్.సంధ్య, సిహెచ్.సుచిత్ర, ఎస్.శతి, కే.స్వప్న ఎల్.సరిత, పి.మౌనిక, జి.దేవిక, సబిహబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : అల్టిట్యూడ్ పాఠశాలలో హెూలీ పురస్కరించుకొని సోమవారం విద్యార్థులు పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.. పండుగ విశిష్టతను విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పుస్కురి కార్తీక్ రావు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, పిఈటీ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రం లోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో సోమవారం ముందస్తుగా హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కో మి అజ్మీరా, డిప్యూటీ తహశీల్దార్ రవీందర్,రెవెన్యూ సిబ్బంది కస్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని చింతనెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయంలో ముందస్తు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని విద్యార్థులచే హెూలీ పాటలు పాడించారు. హెూలికా దిష్టిబొమ్మను దహనం చేశారు.

అనంతరం విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకుని హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కతీ, సంప్రదాయాలు తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్, మౌనిక, రజిత, శ్రీకాంత్, నాగరాజు, శిరీష, సరిత తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : కాజీపేట మండలం మడికొండ నందు గల దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రం నందు జిల్లా అధికారిని జయశ్రీ ఆధ్వర్యంలో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రాంగణ సిబ్బంది రంగులను పూసుకొని హెూలీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని జయశ్రీ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా హెూలీ పండుగ జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంగణ సిబ్బంది, శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : చల్లగాలులు వేడేక్కే వేళ ఫాల్గుణ పౌర్ణమి రోజు వసంతుడికి ఆహ్వానం పలుకుతూ జరుపుకునే రంగుల పండుగ హెూలీ పండుగను పురస్కరించుకుని కెయుసి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హైస్కూల్ లో సోమవారం రోజు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సహజరంగుల హెూలీ పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు పలు రకాల సహజరంగులతో హెూలీ పండుగను జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో అందాలన్ని ఆవిష్కరించే వసంత ఋతువు ప్రవేశించిన తర్వాత జరుపుకునే తొలిపండుగ హోలీపండుగ అని అన్నారు. భారతదేశంలో ముఖ్యమైన పండుగలలో ఒకటైన రంగుల పండుగ హెూలీ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ అని, కత్రిమ రంగులలో వాడే కెమికల్స్ వల్ల కళ్ళు దెబ్బ తింటాయని, చర్మ వ్యాదులు కూడా వస్తాయని కావున విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్రకతిలో లభించే వివిధ పూల ద్వారా లభించే సహజ రంగులతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజా రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ నీల సుష్మారెడ్డి , ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు స్వప్న, కల్పన, స్వాతి, సుమలత, నిర్మల, వేణు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేసముద్రం : మండలం లోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో సోమవారం సోమవారం ముందస్తు హెూలీ వేడుకలు నిర్వయించారు విద్యార్థి , విద్యార్థినిలు హెూలీ, హెూలీలరంగ పడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల కరెస్పాండంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ హెూలీ రోజున రంగులు పూసుకోవడం ద్వార సోదర భావం వెల్లిబుకుతుంది అని అన్నారు విద్యార్థుల తో పటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రంగులు చల్లికొని ఆనందం పంచుకున్నారు.